60th Year of Publication షష్ట్యబ్ది సంవత్సరం

జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 39
29-9-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు • సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్ • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ప్రభుత్వ రద్దు భయంతో ప్రధాని పదవిపై మమకారంకూడా వదిలేస్తున్నాడు ఎన్ టి ఆర్!

పార్లమెంట్ ఎన్నికలతోపాటు రాష్ట్ర శాసనసభకూ పోలింగు జరిపించాలని కోరుతూ ఎన్. టి. రామారావు ఎన్నికల కమీషనరుకు లేఖ వ్రాశారు. 28 తేదీ ఈ జాబును ఢిల్లీకి పంపారు ముఖ్యమంత్రిగా, ప్రభుత్వ ప్రతినిధిగా శాసనసభను ఎన్నికల కోరితే, తిరస్కరించే అధికారం ఎన్నికల కమీషనరుకు లేదని తెలుగుదేశంవర్గాలు విశ్వసిస్తున్నాయి. రెండు సభలకూ ఒకే సారి ఎన్నికలు జరిపించాలని పీడు గట్టిగా పట్టుపడుతున్నారు. ఈ నిర్ణయం వల్ల ప్రచారం విషయంలో వ్యక్తిగతంగా ఎన్ టి రామారావుకు పలు ఇబ్బందులెదురైనా; రాజకీయంగా పార్టీలో టిక్కెట్లు రానివారు వెన్నుపోట్లుపొడిచే ప్రమాదంవున్నా ఎన్నికలు ఒకేసారి జరిపించడమే తమకు మేలని తెలుగుదేశం అగ్రనాయకులు భావిస్తున్నారు.

ముందుగా పార్లమెంట్ ఎన్నికలుజరిగి, రాజీవ్ గాంధీ తిరిగి ప్రధాని అయితే, తక్షణం రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేస్తా రన్న భయమే ఈ నిర్ణయానికి కారణం. జాతీయ రాజకీయాలపై ఎన్టీఆర్‌కు ఎంతటి మక్కువ వున్నప్పటికీ, ప్రతిపక్షాల విజయావకాశాలపై ఆయనకు నమ్మకం సన్నగిల్లుతున్నది. కేరళ, మేఘాలయ రాష్ట్రాలన్న సామెతతో రాజీవ్‌గాంధీ తిరిగి ప్రధాని అవుతాడన్న ధోరణిలోనే ఆయన రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారు. కేంద్రంలో మళ్ళీ కాంగ్రెస్ అధికారం హస్తగతం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేస్తే తెలుగుదేశం పార్టీకి పుట్టగతులు లేకుండాపోతాయనిచాలభయం. ప్రభుత్వం చేతిలో పెట్టుకొని ఎన్నికల ప్రచారం చేసే దానికి, ప్రభుత్వంలో లేకుండా రాష్ట్రంలో తిరిగే దానికి చాలా తేడావుంటుంది. పైపెచ్చు, ఆరేడునెలలు ఎన్నికలు వాయిదావేస్తే పార్టీపై పట్టు, ప్రజలలో పలుకుబడి క్షీణించే ప్రమాదం వుందని ఆయన సందేహిస్తున్నారు.

ఈ ఆలోచనే - ఒకేసారి ఎన్నికలు జరిపించాలన్న నిర్ణయానికి దారితీసింది. రాష్ట్రప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ఎన్టీఆర్ ప్రధానిపదవిపైగల ఆకాంక్షను కూడా అణగద్రొక్కు కుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగేటప్పుడు ఆయన

> ## మహా రాజకీయ పరిశీలకుడు

ఉత్తరాదిలో పర్యటనచేయడం అసాధ్యం. జాతీయ రాజకీయాలలో ఆయనపాత్ర, ప్రమేయం తగ్గిపోతాయి చైతన్య రథమెక్కి తిరగనిదే ఇక్కడ ఓట్లురాలవు; ఆ రథమెక్కితే రాష్ట్ర పొలిమేరలు దాటి పోయే వ్యవధి దొరకదు.

ఇక కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికలు వాయిదా వేయించడానికి సర్వప్రయత్నాలూ చేస్తున్నారు. ఎన్నికలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిస్మిస్‌చేయాలన్న వారికోరికను అధిష్ఠానవర్గం సమ్మతించలేదు. డిస్మిస్ చేయడానికి తగిన న్యాయపరమైన అవకాశాలున్నప్పటికీ, దానివల్ల రాజకీయంగా ప్రతికూలపరిస్థితులేర్పడుతాయని కాంగ్రెస్ అగ్రనాయకులు భయపడుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలకు జగడంచేసే అవకాశం ఎందుకివ్వాలన్నది ఒకవర్గంవారం. ఆ ప్రతిపాదన వెడసికొట్టడంతో, కనీసం అసెంబ్లీ ఎన్నికలనైనా వాయిదావేయించాలని కాంగ్రెస్ వాదులు ప్రయత్నిస్తున్నారు.

అసెంబ్లీ ఎన్నికలు జరిపించాలని తెలుగుదేశం, వాయిదావేయాలని కాంగ్రెస్ పట్టుబడుతుండడంతో, అదొక రాజకీయ వివాదంగా తయారయ్యే ప్రమాదం కన్పిస్తున్నది ఇప్పటికే స్పీకర్‌కు, సుప్రీం కోర్టుకుమధ్య ఒక అవాంఛనీయ ఘర్షణ ఏర్పడివుంది. దీన్ని సామరస్యంగా పరిష్కరించడం బదులు సుప్రీంకోర్టుపసవాల్ చేసేందుకు శాసనసభ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ వివాదం ఎక్కడికి దారితీస్తుందో ఎవరికీ అంతుబట్టడంలేదు.

* * *

నక్సలైట్ల గొడవ, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల ఒత్తిడివల్ల వి క్టొరియా చిత్ర నిర్మాణం మందగించింది హైకోర్టు తీర్పు భయంతో ఆగమేఘాలమీద జరిపిస్తుండిన షూటింగ్‌ను, తీర్పు అనుకూలంగా రాగానే వేగం తగ్గించారు. అయితే మళ్ళీ కేసు సుప్రీంకోర్టు ఎదుటకు విచారణకు రానుండడంతో 3, 4 రోజులుగా ముఖ్యమంత్రి మళ్ళీ ఆ పనిలో నిమగ్నమై పోయారు. ఉదయం 9 గంటలకు వాహినీకి వెళ్తే, రాత్రి 11 గంటలకు కాని తిరిగి రావడంలేదు. విజయదశమికి విడుదల చేయాలన్న ప్రయత్నం ఇప్పుడు అసాధ్యమని తేలిపోయింది. ఎన్నికలు జనవరిలో కాని జరగవని తెలియడంతో నవంబరు నెలాఖరులోగా మంచి ముహూర్తం చూసి విడుదలచేయాలని భావిస్తున్నారు. ★

పాలకుండలో విషం చిలకరించి వెళ్లాడు చెన్నారెడ్డి!

> జనార్దనరెడ్డిని చిన్న బుచ్చాలనివచ్చి ఆయన ప్రతిష్ట పెంచిపోయాడు.

- కావలిలో కుర్చీ ఎక్కించినవారు లేరు
- నెల్లూరు కార్యకర్తల సభలో నిండని షామియానాలు
- మండలాధ్యక్షులు, మండల కమిటీలు ముఖంచాటేశాయి!
- గెస్టుహౌస్‌లో శీనయ్య, సుబ్బారెడ్డి మనుషులమధ్య ఘర్షణ!

[illegible] పాలలో [illegible] విషం [illegible] వెళ్ళారు. పిసిసి అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ఈ ఎన్నికలసమయంలో కాంగ్రెస్ పార్టీకి వర్ధిల్లిన [illegible] వుండిన రాజకీయ వాతావరణాన్ని, [illegible] చేసిపోయారు. [illegible] రోజుల పర్యటనలో చెన్నారెడ్డి గారు నెల్లూరులో వుండింది కేవలం 36 గంటలు; కానీ ఆ కొద్ది వ్యవధిలోనే 36 నెలలపాటు జిల్లా కాంగ్రెస్‌వారిలు పడిన కష్టాన్నంతా [illegible] పోసిన పన్నీరు చేసిపోయారు; కాంగ్రెస్ అభిమానులకు తీవ్రమైన మానసిక క్షోభను మిగిల్చిపోయారు; తెలుగు [illegible] దేశంగాని, మరే ఇతరపార్టీకాని కాంగ్రెసుకు ఎప్పుడూ చేయని, చేయలేని అపకారం చేసిపోయారు.

చెన్నారెడ్డిగారు నెల్లూరు పర్యటనకు రావడంలోని ఆంతర్యమేమిటో ఎవరికీ తెలియదు. ఆయన ఇక్కడ గడిపిన కొద్ది వ్యవధిలో పాల్గొన్న సభలు మూడు. [illegible] పి సి సి మాజీ అధ్యక్షుడు శ్రీ ఎం. జనార్దనరెడ్డిని [illegible]

రెడ్డిగారి [illegible] కాంగ్రెస్‌వారి అన్న [illegible] చెన్నారెడ్డికి ముఖం చూపించకూడదని తీర్మానించుకున్నారు. అయితే ఆయనతోటి శ్రీ కె. రోశయ్య వస్తున్నారని [illegible] శ్రీరత్న సత్యనారాయణ [illegible] అప్పటికప్పుడు [illegible] స్వాగతం ఏర్పాట్లు చేశారు; తీరా చెన్నారెడ్డి కారులో రోశయ్య కన్పడకపోవడంతో [illegible] ఉత్సాహం చచ్చుబడిపోయింది. పాపం చెన్నారెడ్డిని పట్టించుకున్నవారులేరు. ఇందిరాగాంధీ విగ్రహానికి మాలవేయడానికి [illegible] కుర్చీ ఎక్కడానికి చేయందించినవారు లేరు. ముఖం నల్లగా పెట్టుకొని తిరిగి కారెక్కారు ఈ పరిణామాలు కావలి ప్రాంతంలో యానాదిరెడ్డి ప్రతిష్టను ఇనుమడింప చేశాయి.

నెల్లూరులో [illegible] [illegible] వుంటానని, నేడుగావస్తే [illegible] స్వాగతం మాలవేస్తానన్నాడట. అయితే ఎం. ఎస్. యు. బి. విద్యార్థులు చెన్నారెడ్డిని సర్కో [illegible]

'జమీన్‌రైతు'మీద విరుచుకపడ్డాడు!

పిసిసి అధ్యక్షుడు చెన్నారెడ్డిని తొలగించివేస్తారని వారంవారం వ్రాస్తాడు; నన్ను తీసివేయడంపై ఎందుకంత ఆసక్తి మీకు వ్రాస్తే నన్ను తీసేస్తారా? ఇప్పటికి ఎన్ని సార్లు తీసేశారు — అని అడిగాడు శ్రీ చెన్నారెడ్డి మా విలేఖరిని! 24 తేది సాయంత్రం ఆర్ అండ్ బి గెస్టుహౌసులో జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జమీన్‌రైతుపై విరుచుక పడ్డారాయన! ఆయన చేతిలో జమీన్‌రైతు వుండింది.

[illegible]

— తరువాయి 10వ పేజీలో

పినాకినీ తీరం

[illegible]

ఇక్కడ ఎవ్వరికీ తెలియకుండా జనార్దనరెడ్డి వర్గీయులెవరైనా ఏటువంటి అపాయిత్మానికి పూనుకున్నా ఆ శని జనార్దనరెడ్డికి చుట్టుకుంటుంది. అందువల్లనే తన అనుయాయుల ఆవేశాలు, ఉద్రేకాలు, కోపతాపాలమీద జనార్దనరెడ్డి నీళ్ళు చల్లుతుంటాడు; వృత్తచ్యుత మనిషి అనిపించుకుంటుంటాడు! ఇప్పుడుకూడా ఎందుకొచ్చిన గొడవని [illegible]

రంగు బయటపడింది! స్వాతిశయము, అధికార దాహము, అహంకారం విషయంలో అందరూ అపారభూతులు, [illegible] స్వాములు అయినపుడు ఎవరిమర్యాద [illegible] అందులో కేవలం వ్యక్తిగతకోణంనుండి మా [illegible] రాజకీయాలు వరపాలమనునేటారిమర్యా [illegible]

-తరువ 10వ పేజీలో

జమీన్ రైతు

ఏది మంచిది?

లోక్‌సభ, శాసన సభలకు ఇప్పటిలాగ వేర్వేరుగా ఎన్నికలు జరగాల్నా, రెండూ ఒకేసారి జరగాల్నా, ఏదిమంచిది అనేవిషయమై దేశంలో చర్చ జరుగుతున్నది. మన తెలుగుదేశంతో కలిపి ప్రతిపక్షాలు రెంటికీ ఒకేసారి జరగడం మంచిదనే అభిప్రాయం వ్యక్తంచేస్తున్నాయి. కాంగ్రెస్ మాత్రం దీనిపై ఇంతవరకు ఎటువంటి అభిప్రాయాన్నీ ప్రకటించలేదు; నిర్ణయం తీసుకోలేదు. ప్రతిపక్షాల కోర్కె మేరకు రెంటికీ ఒకేసారి ఎన్నికలు జరిగేట్లయితే శాసనసభ ఎన్నికలైనా ముందుకురావాలి; లేక లోక్‌సభ ఎన్నికలైనా మూడుమాసాల పాటు వాయిదాపడాలి!

1967 వరకు రెంటికీ ఒకేసారి జరుగుతుండేవి. అదేవిధంగా లోక్‌సభ శాసనసభలకు జనరల్-రిజర్వుడు సీట్లు కలిపిన ఏక నియోజక వర్గాలుండేవి. ఈ రెండుపద్ధతుల మంచిచెడులమీద అప్పట్లో సుదీర్ఘమైన చర్చలేజరిగి; లోక్‌సభ నుండి శాసనసభ ఎన్నికలను; జనరల్ స్థానాలనుండి రిజర్వుడు సీట్లను వేరుచేయడం ఉత్తమమనే నిర్ణయానికివచ్చి, ఇప్పటివరకు అవిఅంగానే జరుగుతున్నాయి.

అప్పుడు లోక్‌సభ నుండి శాసనసభ ఎన్నికలను వేరుచేయడానికి గల కారణాల్లో ముఖ్యమైనది— ఆ ఎన్నికలలో ప్రాముఖ్యత వహించేది జాతీయ అంతర్జాతీయ సమస్యలని; ఈ ఎన్నికలలో ప్రాంతీయ, స్థానిక సమస్యలు ప్రాధాన్యత వహిస్తాయని, అందువల్ల శాసన సభ ఎన్నికలప్రభావం లోక్‌సభ ఎన్నికలమీద పడినందువల్ల జాతీయ సమస్యలు మరుగునపడగలవని, వాటిమీద ప్రజాభిప్రాయం తెలిసికొనే అవకాశం లేకుండాపోతుందని, అందువల్ల రెంటికీ వేర్వేరుగా జరిపినందువల్ల జాతీయ ప్రాంతీయ సమస్యలు సమ్మిళితంకాకుండా, ప్రజాభిప్రాయం వేర్వేరుగా ప్రతిబింబించే అవకాశముంటుందని అభిప్రాయపడి వాటిరెంటినీ వేరుచేయడం జరిగింది. అప్పుడు మొదటగా 1971 లో లోక్‌సభ ఎన్నికలు జరుగగా, సంవత్సరం తర్వాత శాసన సభ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.

ఇప్పుడు ప్రతిపక్షాలు ఒకేసారిజరగాలని కోరడంలో రెండు కారణాలు చూపుతున్నాయి; ఒకేసారి జరిపినందువల్ల ప్రభుత్వానికి, రాజకీయపార్టీలకు ఎన్నికలఖర్చు, శ్రమ తగ్గిపోతుందనేది వారివాదం. ఎన్నికలమీద ధనంప్రభావం తగ్గాలంటే రెంటికీ ఒకేసారి ఎన్నికలు జరపడం అవసరమనికూడా వారి అభిప్రాయం. కాని ప్రతిపక్షాలు దేనికిదానికి విధానాలమీద ప్రజాభిప్రాయాన్ని తీసుకోవడంకంటే, వ్యయానికి ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు? ఇటీవలికాలంలో ప్రాంతీయ తత్వాలు ఎక్కువైనాయి; ప్రాంతీయ పార్టీలు ప్రాబల్యాన్ని పొందుతున్నాయి; ప్రాంతీయ నాయకులు జనాకర్షితులవుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాలలో ప్రాంతీయపార్టీలే అధికారంలో వున్నాయి. పార్టీ ఏదైనా దేవీలాల్ వంటి వ్యక్తులు ఏదో ఒక తత్వాన్ని రెచ్చగొట్టి అధికారానికి వచ్చారు. అస్సాంలో అదే జరిగింది. సి. పి. ఎం. తప్పితే ఇంకే జాతీయపార్టీ ఏ రాష్ట్రంలోనూ అధికారానికి రాలేకున్నాయి. ఇప్పుడు ప్రాంతీయ పార్టీలు, ప్రాంతీయ నాయకులతో కుమ్మక్కై వారి ప్రాభవాన్ని, పలుకుబడిని వుపయోగించుకొని కేంద్రాన్ని హస్తగతం చేసుకోవాలనే కొందరు జాతీయనాయకుల, జాతీయపార్టీల ఎత్తుగడే లోక్‌సభ-శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలనే నినాదమా అనే అనుమానం కలుగుతున్నది. ఆ ఎత్తుగడ రాజకీయస్వరూపమే జాతీయఫ్రంటు! జాతీయ పార్టీలనేవికూడా దానిదుట్టూ పరిభ్రమిస్తున్నాయి!

ఈ విధంగాతప్ప మరేవిధంగానూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని, రాజీవ్‌గాంధీనాయకత్వాన్ని దెబ్బతీయలేమనే దృఢనిర్ణయానికి వచ్చినట్టాయి ప్రతిపక్షాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలమీద వేర్వేరుగా ప్రజాభిప్రాయం ప్రతిబింబించడం అభిలషణీయమా? లేక వ్యతిరేక రాజకీయ ప్రచార దుమారంలో ప్రజలను గందరగోళానికి గురిచేయడం వాంఛనీయమా? బలమైన, స్థిరమైన కేంద్రం అవసరమా- కలగూరగంప పార్టీల అతుకుల బతుకుల బలహీన అస్థిర కేంద్రం ప్రధానమా? రాజకీయేతరులైన మేధావులు దేశశ్రేయస్సు దృష్టితో చర్చించి లోక్‌సభ- శాసనసభలకు ఎన్నికలు వేర్వేరుగా జరగడమా, ఒకేసారి జరగడమా ఏదిమంచిది అని నిర్ణయించవలసిన బాధ్యతాయుత సమస్య ఇది!

జమీన్ రైతు

29-9-1939

16 పేజీలు అణా

జిల్లాబోర్డు ఎలక్షన్—

కాంగ్రెస్ దిగ్విజయం.
40 పోటీలేకుండా ఎన్నికైనవి.
6 స్థానాలే చెప్పదగిన పోటీ.

ధరల హెచ్చుదల

నెల్లూరుజిల్లా కలెక్టరుగారి విచారణ

నెల్లూరు బజారులో 25 తేదిన రంగా ఆండ్ కంపెనీవారు 100 ట్యాగులను 0-4-0 అమ్మగా పొత్తూరు వెంకయ్యశెట్టిగారు రూ 0-8-6 లకు అమ్మినారు; ఈ అత్యధికధరవిషయమై జిల్లా కలెక్టరువారికి రిపోర్టుచేయబడింది. 28 తేదీన జిల్లాకలెక్టరుగారు దీని విషయమై విచారించుటకు బజారుకు తహసీల్‌దారుగారితోగూడా వెళ్ళారు. వెంకయ్యశెట్టిగారి అంగడి మూయబడి వుండెను. రంగా ఆండ్ కో వారివద్ద రూ 0-4-0 రేటుకు అమ్ముతున్నా మన్న స్టేటుమెంటును కలెక్టరుగారు వ్రాసుకున్నారు.

నెల్లూరుజిల్లా ఓటర్లకు విజ్ఞప్తి

ప్రపంచ యుద్ధము సాగుచూ వుంది. ఈ విషమ పరిస్థితియందు కూడ కాంగ్రెసు మహాసభ మనదేశ స్వాతంత్ర్య సంపాదనకు ప్రయత్నించుచున్నది. అట్టి కాంగ్రెసు మిమ్మలనిచేరి ప్రస్తుతము కోరేది ఓటుమాత్రమే. జిల్లాబోర్డు ఎన్నికలకు 49 స్థానాలకు 29 స్థానాలు పోటీ లేకుండానే కాంగ్రెసుకు మీరు ఇచ్చినారు. మిగిలిన 20 స్థానాలకు కూడ మీ ఓట్లు కాంగ్రెసు అభ్యర్థులకే ఇచ్చి కాంగ్రెసుకు అఖండ విజయము చేకూర్చవలసినదిగా ప్రార్థించుచున్నాను. నేటి కాంగ్రెసు విజయము, మన స్వాతంత్ర్య లాభమునకు మరియొక పర్యాయము.

50 ఏళ్ల క్రితం ఈ వారం

ప్రపంచానికి చాటుతుంది. మన జాతి సర్వమును పోగొట్టడానికి ఈ క్లిష్ట దశలో పనిచేస్తూ ఉన్న ప్రతివ్యక్తికి ధైర్యము, ప్రోత్సాహము ఇస్తుంది. కాంగ్రెసు సేవకులము, కాంగ్రెసు పంస్థ, మీవద్దనుండి భారతదేశ స్వాతంత్ర్యానికోసం ఈ మాత్రం కోరునప్పుడు, మీరు మీధర్మాన్ని నెరవేర్చవలెను.

—పుచ్చలపల్లి సుందరయ్య

నెల్లూరు టౌనుహాలు సినిమాకిచ్చుట

నెల్లూరులో కీ శే. రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు కట్టించిన టౌనుహాలు పబ్లికు వుపయోగార్థం వుద్దేశింపబడినది. మిక్కిలి గొప్పవారైనా పబ్లికుహాలు అది వున్నది. అలాంటప్పుడు ఏదో ఆదాయం కోసరం ఈ పబ్లికు భవనాన్ని సినిమా పెట్టుకోను అద్దెకు ఇచ్చుటవలన పుర ప్రముఖులు ప్రజలు పొందవలసిన అవకాశం లేనివారుగ నున్నారు. కావున ఈ పబ్లికు ప్రజలు వినియోగించుకొనుట అవసరము.

పౌర మహాశయులందరును ముఖ్యంగా 'లా'ను తలక్రిందులు చేసే న్యాయవాదులందరును ఈ విషయమై వెంటనే తగుచర్య గైకొని సినిమాకు ఇవ్వకుండునటుల చేయుట అవసరము.

ఒ. వి.

నెల్లూరు ముచ్చట్లు

రామానాయుడు మీద

రామానాయుడు ఆగస్టు 9 తేదిన జరిగిన వర్కింగ్‌కమిటీ తీర్మాన విరుద్ధ సభలో పాల్గొన్నాడు. కావున వీరి మీద చర్యలుతీసుకోమని నెల్లూరుజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కె. ఎల్. నారాయణరావుగారు వ్రాశారట. దానిమీద రాష్ట్ర సంఘంవారు రామానాయుణ్ణి సంజాయిషీ చెప్పమని నోటీసుఇచ్చినారు.

రామానాయుడు యిదివరకే రాజీనామా పెట్టియున్నారు రాష్ట్ర కాంగ్రెస్ సభ్యత్వానికి. అరేమైంది నారాయణరావుగారూ

ఈ నాయకులు జాతికే ప్రమాదకారులు!

రానురాను మన రాజకీయనాయకులకు నోటిపవిత్రత లేకుండాపోతున్నది. ఎన్నికలు దగ్గరపడేకొద్దీ వీరి వాగుడు మరీ శృతిమించుతున్నది. ముఖ్యమంత్రి ఎన్. టీ. రామారావు ప్రధానిని పట్టుకొని పుత్రకుంక అన్నారన్నా, సైన్యాన్ని తిరగబడమని పిలుపుఇచ్చినా, తుప్పుపట్టిన తుపాకులవి దుష్ప్రచారం ప్రారంభించినా - ఎన్నికల పూనకమే కారణం. ఇది ఆయన అజ్ఞానమని సరిపెట్టుకుంటే లాభంలేదు. ఆయన మాట్లాడే ప్రతిమాటా ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు, జాతిరక్షణకు దేశభద్రతకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. సైన్యం క్రమశిక్షణపై విషబీజాలుచల్లే ఇటువంటి నాయకులను మందలించి దారిలో పెట్టకుంటే రాజకీయాలు కలుషితం కావడమేకాదు - జాతిమొత్తం ప్రమాదంలో పడుతుంది.

ఏర్పేడు —వై. సాంబశివారెడ్డి.

కాంగ్రెస్ వాదులులేని డి సి సి కొత్త జాబితా

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త కార్యవర్గం జాబితా, నిజమైన కాంగ్రెస్ వాదులందరికీ బాధ కల్గించింది. అధికారం, హోదాలకోసం పార్టీలోకి ప్రవేశించిన పిరాయింపుదారులను సంతృప్తిపరచడంకోసం, విశ్వాసపాత్రులైన కాంగ్రెస్ వాదులను అవమానించారు. పార్టీ అభివృద్ధికి ప్రాణత్యాగానికైనా సిద్ధపడే ముస్లింలను నిర్లక్ష్యం చేశారు. కొత్తగా డి సి సి కార్యవర్గంలో సభ్యులైన పలువురికి కాంగ్రెస్ అంటే ఏమిటోతెలియదు. పార్టీ సిద్ధాంతాలు తెలియవు; కార్యవర్గమంటే ఏమిటోకూడా తెలియని నామినేషనులేనివారితో జాబితాను తయారుచేశారు. వీళ్ళలో ఒక్కరూ పార్టీ సమావేశంలో నోరువిప్పి మాట్లాడగలిగినవారు కారు; తమకు పదవులిచ్చిన వారికి జిందాబాద్‌లు కొట్టడానికి తప్ప ఎందుకూ పనికిరారు. తమకు సలామ్ లు కొట్టే జవాన్లతో జిల్లా కాంగ్రెస్ కమిటీని రూపొందించిన ఈ పెద్దలను ఇట్నే వదిలేస్తే జిల్లాలో పార్టీ సమాధి అయిపోతుంది.

నెల్లూరు —ఎస్. డి. అహమ్మద్

జనవాణి

వర్ధమాన సమాజం బూజుదులపాలి

వర్ధమాన సమాజం ఆధ్వర్యంలోని రేబాల పట్టాభిరామరెడ్డి రీడింగు రూంలో చాలామంది మహానుభావులపటాలున్నాయి. రోడ్డోని దుమ్ము తో నిండిపోయి, బూజుపట్టి అపటాలలో ఎవరుండేదికూడా కన్పించదు. లేదు ఏదైనా కార్యక్రమం జరిగేరోజైనా ఆ పటాల బూజు దులిపించకూడదా?

28 తేది ఇదే రీడింగ్‌రూంలో అధివక్త శ్రీ పి. వి. రమణారెడ్డిగారి వ్యాసంహారి ఆవిష్కరణోత్సవం జరిగింది. న్యాయశాస్త్రానికి సంబంధించి తెలుగులో ఒక పుస్తకం వెలువడుతున్నదనే సంతోషంతో అక్కడకు వెళ్ళాను. అయితే ఆ సభలో అధికులు ఇంగ్లీషులోనే మాట్లాడారు. తెలుగుపుస్తకం ఆవిష్కరణోత్సవంలో తెలుగులో మాట్లాడితే ఎంత బాగుండేది, కనీసం అనువాదమైనా చేయించి వుండవలసింది.

నెల్లూరు -ఎం. డి నందనారెడ్డి

A GLORIOUS TRIBUTE TO
నటనదీక్షాపరుడు

Dear Dr. Chandrasekharam,

I am most grateful for sending me a copy of your volume "Natana Deekshaparudu" which I saw on return from London. I went there to direct a dance-drama of Dr. Shivarama Karanth With your blessings, It was a good success.

I think your book needs to be done in English so that it can win international attention. You are such a versatile artist who comes once in a way to the world to change the thinking on theatre. With such a rich life and a heap of variety experience, Your book would be most readable and of course, it will win awards - national and internatoinal.

Kindly accept my most sincere greetings and good wishes.

Yours most sincerely,
H. K. RANGANATH
Hon. Director of programmes
Bharatiya Vidya Bhavan, Bangalore.

మునిసిపల్ పరిధి మారినా ఫోన్ల రెంటు రేటు మారదా?

నెల్లూరు టవున్ విస్తరించి పోతున్నది. కాని టెలిఫోన్ శాఖ మాత్రం ఆ పాత ఐదు కిలోమీటర్ల పరిధి ప్రమాణంగానే, అంతకు మించిన దూరానికి ప్రతి కిలోమీటరుకు వందరూపాయల వంతున రెంట్ పెంచుకుంటూ పోతున్నది. ఐదు కిలోమీటర్ల పరిధిలోవుంటే టెలిఫోన్లకు రెండు నెలలకు రూ 180 లు రెంటు. అదే దర్గామిట్టలో వేదాయపాలెం సెంటరు ప్రాంతంలో వుండేవారికి రూ 280 లు; ఆ సెంటరు దాటి టవున్ ఇంకా దక్షిణంగా విస్తరించింది. బాలాజీనగర్, ఎన్‌కాంప్లెక్స్ వగైరా గ్రామీణ ప్రాంతాలన్నమాట— అదే విధంగా వనలాక్ తోటం పారిగ్రామిక ప్రాంతంకూడా పేరంటాకూడా ప్రతి రెండు మాసాలకు అదనంగా రెంటు చెల్లించు కోవలసి వస్తున్నది ఇది అన్యాయం.

విజయవాడ, విశాఖపట్నం వంటి

నగరాలలో మునిసిపల్ హద్దులు విస్తరిస్తున్న పట్టణాలలో సంవత్సరానికో, ఆరు మాసాలకో ఒకసారి మునిసిపల్ హద్దులను పరిశీలించి టెలిఫోన్ రెంట్లను అనుగుణంగా సరిచేయడం జరుగుతున్నదని చెపుతున్నారు. అంటే మునిసిపల్ లిమిట్స్ పెరిగితే, ఆ పరిధిలోవున్న టెలిఫోన్లకు అదనపురెంటు వసూలుచేయరన్నమాట! కాని నెల్లూరులో మాత్రం మునిసిపల్ లిమిట్సు పెరిగిపోయి చాల సంవత్సరాలైనాగాని, టెలిఫోన్ అదనపు రెంట్లభారంమాత్రం తప్పడంలేదు టెలిఫోన్ శాఖ ఇతర పట్టణాలలోవలె పెరిగిన మునిసిపల్ లిమిట్స్‌ను పరిగణనకు తీసుకోవడం లేదన్నమాట. వినియోగదార్ల ఈ సమస్యను టెలిఫోన్ శాఖ దృష్టికి తేలేదు; టెలిఫోన్ వినియోగదార్ల సంఘమని ఏదో ఒకటుంది—దానికి ఇటువంటి సమస్య ఒకటి వున్నట్లు తెలిసినట్లులేదు. దురదృష్టినవారే గిరుకోవాలన్నట్లు వెంగళరావునగర్ సమీపంలోవుంటున్న ఇంజనీరు

-తరువ 8వ పేజీలో

నెల్లూరు సంగతులు

▲ ▲

ఎలక్ట్రిసిటీ ఆఫీసుపై ఓ. పి. డి. ఆర్. ఫిర్యాదు

నెల్లూరు ఎలక్ట్రిసిటీ రెవిన్యూ కార్యాలయ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులపట్ల దురుసుగా, దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యహక్కుల పరిరక్షణ సంస్థ ఫిర్యాదు చేస్తున్నది. ఈ మధ్య కె. సుబ్బరామయ్య అనే వినియోగదారుడిని ఒక ఉద్యోగి ఆఫీసరు ఎదుటే కొట్టాడట.

ఈ సంఘటన ఎస్. ఇ. గారి దృష్టికి పోలేదా?

జర్నలిస్టులకు సన్మానం

నెల్లూరు లయన్స్‌క్లబ్ జర్నలిస్టుల దినోత్సవ సందర్భంలో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" విలేఖరి శ్రీ టి. మధుసూదనరావును; లయన్ లేడీస్ అక్సిలరీ వారు 'ఆంధ్రజ్యోతి' విలేఖరి శ్రీ టి. వి. రమణయ్యను శాలువలతో ఘనంగా సన్మానించారు. డి. పి. ఆర్. ఓ. శ్రీ ఎం. రామమూర్తి జర్నలిజాన్నిగూర్చి, సన్మాన గ్రహీతలైన జర్నలిస్టులనుగూర్చి మాట్లాడారు.

మధుసూదనరావు చేయితిరిగిన పత్రికా రచయిత; రాతతోస్పష్టత అతని విశిష్టత. రమణయ్యగారిని పరిచయం చేయవలసిన అవసరంలేదు —'జగమెరిగిన బ్రాహ్మడు'!

—తరువ 8 వ పేజీలో

ఆత్రేయ

అవును!
మనసున్న మనిషికే
తనువు కరిగిపోవటం
విన్నాం—
మనసు నిజంగానే పోయింది!
మనిషికాదు పోయింది
మనసే—
మనసే మందిరంగా మలచిన
మనీషి—
మనసు గతి! మన—సుగతి
మనసారా విప్పిచెప్పిన మహాయుషి!
మనసు మనకిచ్చి
జీవం లాసపుత్తుకున్న మనిషి!
పూలతేరులో షికారుకుపోతే
మనసు కాదా పోయింది?
ఎవరికోసం
ప్రేమమందిరాలు నిర్మించాడో!
లానుపుట్టి
ఈ లోకం పవిత్రతనుకున్నాడో!
శిలలపై శిల్పాలు
ఎవరికోసం మలిచాడో!
రాళ్ళల్లో జనుల్లో
ఎవరిపేర్లు వ్రాసుకున్నాడో!
వినుకోవాలో— విన్నేమనుకోవాలో
ఆ టూ పలవరించాడో!
నేను మారానంటే నమ్మరే అని
అంగలార్చాడో!

—తరువ 11వ పేజీలో



8 తేది నెల్లూరు వి. సి. ఆస్పత్రిలో గాస్ట్రోఎంటరాలజీ విభాగాన్ని ప్రారంభిస్తున్న కలెక్టరు కె. రాజు, వారికి ఇటు అటు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మిన్‌చేర్, డాక్టర్ దేవరాజ్‌పూర్.

పాఠకులకు సౌభాగ్య ప్రపంచ కవితల సంపుటి రంగు రంగుల పర్ణకుటి!

ఈ గ్రంథం ప్రపంచకవితల సంపుటి. దీన్ని సౌభాగ్య 70 పేజీలలో అనేక శీర్షికలతో వచనకవితలుగా రూపొందించారు. ప్రపంచమహాకవుల భావాలను తెలుసుకొనదలచిన వారికి గ్రంథం ఉపకరిస్తుంది.

"అక్షరాల్ని రేకెత్తించడానికిచ్చే
అక్షరాలెందుకు
శాధల్ని శోధించడానికిచ్చే
పదాలెందుకు
వాక్యాలు శోకాల్ని బంధించాలి
పదచిత్రాలు హృదయాల్ని కదిలించాలి
అలంకారాలు ఆశయాల్ని అలరించాలి
ఇచ్చి పుచ్చుకొనే భావవల్ల
ఇరుకు సందుల్లోనూ ఇంద్రధనుస్సులు
వికసించాలి"

అని 'అక్షరాలు' శీర్షికతో ఆరంభమై

"అక్షరాల పరస్పర ఆలింగనంలో
అమృతం పుడుతుంది.
రాసేవాడికి తెలియని రహస్యం
చదివేవాడికి తెలుస్తుంది"

అని పూర్తిచేశాడు. ఇందలి భావాలు ఆలోచనాత్మకాలు. ఇందలి భావ స్వేచ్ఛతోకూడినట్టిది.

"అక్షరాల్ని ఎంత లోతుకు పాతితే
అంత విస్ఫోటంగా మొలకెత్తుతుంది"
అనడం సత్యం.

"రేపటి విజేతలు

> ### ప్రపంచ కవిత సింహావలోకనం
> (వచన కవితలు)
> — రచయిత —
> 'సౌభాగ్య'
> - కాపీలకు -
> శ్రీ సౌభాగ్య
> C/O పి. సౌభాగ్య
> సిస్టమ్స్ ఆడిట్ డిపార్ట్‌మెంట్
> హెచ్. ఎ. ఎల్., బాలనగర్,
> హైదరాబాదు-500042
> వెల: రూ 10.00

'అసహనం ఆవహించిన, ఉద్రేకం
పూపేస్తున్న
యువ్రవాళ్లే కోపగించుకోకండి,
మఖస్తోత్రాలకూ, ముందువెనక
ఆలోచనంటూ

—తరువ 11వ పేజీలో

సబ్ కలెక్టర్ నోటిదురుసుకు ఉద్యోగులలో అలజడి!

గూడూరు సబ్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్ర చెవిన్యూ, పంచాయతీరాజ్ ఉద్యోగులను మానసిక చిత్రహింస పెడుతున్నారని గగ్గోలుగా వుంది. వీరేశ అసిస్టెంట్లను 'నాన్సెన్స్', 'ఇడియట్' వంటి పదాలతో తప్ప పిలవటంలేదట. ఎం ఆర్ ఓ లను పట్టుకొని పదిమంది ఎదుట నోర్మూయ్యమని గద్దిస్తున్నారట. వెంటనే ఎం ఆర్ ఓ ను కాకోరు, ఆఫీసు సిబ్బంది అందరి ముందు కాలిచెప్పు విసిరి, ఇదేంటో తెలుసు గదా, జాగ్రత్త అన్నారట. పంచాయతీ రాజ్ సూపర్‌వైజర్లను, క్రింది స్థాయి ఉద్యోగులను మరీ అనాగరికంగా పలిపి స్తున్నారట. ఉద్యోగులలో గగ్గోలుగా వుంది.

సతీష్‌చంద్ర యువకుడు. ఐ ఏ ఎస్ శిక్షణ తర్వాత బహుశా ఇదే తొలి పోస్టింగు అయి వుండాలి. ఐ ఏ ఎస్ అనే మూడక్షరాలతో పేరువెనుక చేరగానే వ్యక్తిలో అంతటి నోటి దురుసుతనం ఎందుకు సంక్రమిస్తుందో అర్థంకాదు. స్థాయి తక్కువైనా ఎం ఆర్ ఓ లు, వీరేశ అసిస్టెంట్లు కూడా తనమాదిరి చెవిన్యూ ఉద్యోగులే; తనూ ప్రభుత్వ జీతం తీసుకుని పనిచేసే వాడే. ఒక్క చదువులోనప్ప, ఇంకెందులోనూ తానధికుడు కాదు. పదవిలో అధికారిక మనిషికి వినయం, సంస్కారం నేర్పాలి. అవి రెండూ లేనప్పుడు ఎన్ని డిగ్రీలుండీ వ్యర్థమే. సతీష్ చంద్రకు ఐ ఏ ఎస్ పదవి, పదవి కొత్త కావచ్చు కాని-రెవిన్యూ ఉద్యోగులకు ఐఏఎస్ అధికార్లు కొత్తకాదు. ఇంత కంటే సమర్థులు, విద్యాధికుల క్రింద పనిచేసినవారే వారు. నోటికొచ్చినట్లు తిడితేనే పని చేస్తారనే మూర్ఖపు అభిప్రాయం ఎందుకు వస్తుందో అర్థంకాదు. ఈ జిల్లాలోనే ఆయన కంటే పదవి, అంతస్తులో పెద్దవారైన కలెక్టర్ శ్రీ రాజాగారున్నారు. ఆయనవంటి సౌమ్యుని క్రింద పనిచేస్తుకూడా సంస్కారం అలవర్చుకోకుండే-ఇక ఐ ఏ ఎస్ వంటి పెద్ద పెద్ద చదువులెందుకు, దండగ!

> డి. ఆర్. ఓ. గా
> హెచ్. కె. బాబునే
> తిరుక్కున్నారు
> గూడూరు ఉద్యోగులు—
> తెలుసా?

ఈ సందర్భంలో పాత సంఘటన ఒకటి గుర్తుకు తెచ్చుకోవడం బాగుంటుంది. డి. ఆర్. ఓ.గా వుండిన హెచ్. కె. బాబు గారు ఇదే గూడూరులో క్రింది ఉద్యోగి నొకర్ని దూలనాడితే, ఎన్. జి. ఓ లు తమ సంఘటిత శక్తితో ఆయనచేత క్షమాపణ చెప్పించారు. అదేవిధంగా ఒక కలెక్టరుగారు కోవూరు తాలూకాలోని ఒక గ్రామంలో ప్రజలేదో ఫిర్యాదు చేస్తే వారి ముందే ఆ వుద్యోగిని చెట్టుకుకట్టేసి కొట్టమని దురుసుగా మాట్లాడడం జరిగింది. క్షమాపణ చెప్పుకునేవరకు అప్పుడు ఆందోళన ఆగలేదు. ఈ అనుభవాలు పెద్ద అధికార్లకు పాఠాలు కావాలి!

★

కలిచేడు నీటి కరువు

సైదాపురం మండలం కలిచేడులో మంచి నీళ్ళకు ప్రజలు నానా బాధ లు పడుతున్నారు. చెంబెలాకురుస్తున్న వానలు, పోతుకలాడి ప్రాజెక్టులు కలిచేడు ప్రజల కరువు తీర్చడంలేదు. కలిచేడు రక్షిత నీటి పథకం క్రింద వుంటే రెండు బావులు ఎండి పోవడంవల్లనే ఈ ఇబ్బంది. నీళ్ళులేని కారణంగా సంస్థలో పని చేసే కార్మికులు పలువురు ఉద్యోగులు సెలవులుపెట్టి వెళ్ళిపోయారు. హాస్టలు విద్యార్థులు పాడుబడిన మైకాగనులలో నిల్వవుండే నీళ్ళను స్నాన పానాదులకు వాడుతున్నారు. మైకా సంక్షేమ సంస్థ అధికారి శ్రీ బి సూర్యనారాయణరావు హైదరాబాదులో మకాం పెట్టివున్నారు. ఆయనకు ఎన్ని టెలిగ్రాంలు పంపినా చలనం రావడం లేదు. ఎండిపోయిన బావులలో రెండుబోర్లు దింపితే పరిస్థితి మెరుగౌతుంది. కానీ ఎవరూ పట్టించుకోవడంలేదు. నీళ్ళకోసం గ్రామంలో నిత్యం కొట్లాటలు, ఘర్షణలు జరుగుతున్నాయి. గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కలెక్టరైనా కదలి రావాలి కోరిక.

కొరుటూరు హరిజనుడి గోడు

ఇందుకూరుపేట మండలం కొరుటూరు గ్రామంలో తాను పంచాయతీకి దఖ్ఖాస్తు చెల్లించి కొనుక్కున్న రాగిచెట్లను అధికారులు దౌర్జన్యంగా నరికిపారేశారని ఒక హరిజనుడు వాపోతున్నారు. తెలుగుదేశం మండల నాయకుడొకరికి గ్రామసర్పంచ్‌పై వున్న క్రోధాన్ని తనపై ప్రదర్శిస్తూ, తనకు అన్యాయం చేశారన్నది అతడి ఆరోపణ. కలెక్టర్ తనకు న్యాయం జరిపించాలని కోరుతున్నారు.

ఇందుకూరుపేట తెలుగుదేశం రాజకీయాలు గ్రామాలలో కలతలకు దారితీస్తున్నాయి. అది తస్మాసుహస్తులా ముందే నాయకులు అదుపుచేయడం మంచిది.

★

ప్లాటు అమ్మకము

కొండాయపాళెం, బాయిస్ హాస్టల్ ఎదురుగా పిలిటరి కాలనీ వద్ద ప్రహరి గోడల కట్టుబడి మరియు బావి సౌకర్యముతో వాస్తు ప్రకారం ఉన్న 88 అంకణముల ఖాళీ స్థలము అమ్మబడును. మధ్యవర్తుల ప్రమేయము లేకుండా సంప్రదించండి.

యం. డి. గౌస్ మోహిద్దీన్, ఆడిటర్
బి/12, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఎస్టేటు,
స్పిన్నింగు మిల్లు ఎదురుగా, నెల్లూరు.

జిల్లావార్తలు

రాపూరు మండలాధ్యక్షుడిపై సర్పంచ్‌ల ధ్వజం

రాపూరు మండలాధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ ప్రజాధనాన్ని వరికెల్లమంత కమ్మగా అరగిస్తున్నాడని సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు 24 తేది జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఈ విషయమై పెద్ద రగడే జరిగింది. డి డి ఓ శ్రీ కె. రోశయ్యగారు ఈ సభలో పాల్గొన్నారు. సమావేశ తతంగం పూర్తి కాగానే తానంచెర్ల సర్పంచ్ శ్రీ కోటేశ్వరరెడ్డి లేచి మండలాధ్యక్షుడు 80 టన్నుల గోధుమలు స్వాహా చేశాడని, రాసున్న గోధుమలను అమ్మడానికి అడ్వాన్సు తీసుకున్నాడని విమర్శించారు. హాస్టల్ సీట్ల విషయంలోకూడా విద్యార్థికి వందరూపాయల లెక్కన దండుకున్నాడని నిందించారు.

ఈ విమర్శపై మండలాధ్యక్షుడినుండి సరైన సమాధానమేలేదు. డిడిఓ గారు జోక్యంచేసుకొని ఈ విషయంపై ఆర్. డి. ఓ. చేత దర్యాప్తు చేయిస్తామని హామీ ఇవ్వడంతో అలజడి సద్దుమణిగింది.

మహిళా మండలంకిచ్చిన కుట్టు మిషన్లలోకూడా అవినీతి జరిగిందట రోజ్‌గార్ యోజనపథకం అమలులో సర్పంచ్‌లు సహకరించి, సక్రమ వినియోగానికి తోడ్పడాలని డిడిఓ శ్రీ రోశయ్య విజ్ఞప్తిచేశారు. పెరుమర్తి సర్పంచ్ శ్రీ బండి కృష్ణారెడ్డి మంచినీటి సమస్య తీవ్రతను ప్రస్తావించారు.

గూడూరు ప్లీడరు

గూడూరు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా శ్రీ వాకాటి సుబ్బరామరెడ్డి నియమితులైనారు. ఆయనకీపదవి మూడేళ్ళపాటు వుంటుంది.


కావలి పోలియో ఆపరేషన్లు

కావలి లైన్స్‌క్లబ్ తరఫున 24 తేది ఒక ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మద్రాసు అపోలో ఆస్పత్రి ఆర్థోపెడిషియన్ డాక్టర్ ఎస్. రంగనాథం హగ్గహల్లి ఆరుగురు పోలియో వ్యాధిగ్రస్తులను పరీక్షించి ఇద్దరుపిల్లలకు ఆపరేషన్లు చేశారు. డాక్టర్ ఎం. ఓబయ్య నర్సింగ్‌హోంలో ఈ ఆపరేషన్లు జరిగాయి. కర్నూలు గవర్నమెంట్ ఆస్పత్రి న్యూరో సర్జన్ డాక్టర్ సీతారాం, డాక్టరి కృష్ణవేణి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కె. రాధాకృష్ణమూర్తి ఈ శిబిరంలో పాల్గొన్నారు. 150 మంది రోగులను పరీక్షించారు క్లబ్‌ఛైర్మన్ డాక్టర్ ఆర్ ప్రకాశ్ రావు స్వాగతవందనాలు చెప్పారు.

గొలగమూడిలో జేసీస్ వైద్యశిబిరం

సింహపురి జూనియర్ ఛాంబర్ తరఫున గొలగమూడి వెంకయ్యస్వామి ఆశ్రమంలో 24 తేది ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు 450 మంది రోగులను పరీక్షించి ఉచిత మందులిచ్చారు క్లబ్ అధ్యక్షుడు ఎ వి ఆర్ మోహనరావు, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ కె రాజయ్య, కోడైరెక్టర్ శ్రీ పి. జనార్దన రావు శిబిరం నిర్వహించారు డాక్టర్లు శ్రీ ఇన్నమూరి కృష్ణమూర్తి, ఆయన సతీమణి శ్రీమతి మల్లేశ్వరి, శ్రీ కె. శ్రీనివాసులు రోగులకు చికిత్స చేశారు.

నటనదీక్షాపరుడు



ప్రతి లైబ్రరి (పబ్లిక్‌గాని విద్యాసంస్థలలోనివి గాని) కొనవలసిన విద్యావిషయక, వినోదదాయకమైనటువంటి అపూర్వ పుస్తకము. కాపీలకు :

శ్రీ శ్రీరామా స్టూడెంట్స్ ఎంపోరియం
ట్రంకురోడ్డు-నెల్లూరు

రాజీ బుక్ సెంటర్
పాండిబజార్-మద్రాసు

వాసు బుక్ డిపో
ట్రంకురోడ్డు - నెల్లూరు

ధర రు. 40/-లు మాత్రమే

శ్రీ సాయి గాయత్రి బుక్ డిపో
వినాయక సినిమా ఎదురుగా-నెల్లూరు

శ్రీనివాసా బుక్ సెంటర్
సిటీ కేఫ్ ఎదురుగా, ట్రంకురోడ్-నెల్లూరు

శ్రీలక్ష్మి ఎంటర్ ప్రైజస్

ఎబియం స్కూల్ ప్రక్కన - రోస్ బొమ్మదగ్గర
ఎన్ ఎస్ సి బోస్‌రోడ్ - నెల్లూరు.

ఫర్నిచర్ - ఎలక్ట్రానిక్స్ - అప్లయన్సెస్
వాయిదాల పద్ధతిలో ఫర్నిచర్
నెలకు రూ. 100/- లు వంతున 20 నెలలు చెల్లించి
రూ. 2000/- లు వస్తువులు పొందండి.

టెండరు నోటీసు

మంచి కన్నింగు కండిషన్‌లోవున్న నెల్లూరులోని రైసుమిల్లు లీజుకు తీసుకొనుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తే 4-10-89 ది బుధవారము మా కార్యాలయములో సాయంత్రం 4 గంటలకు స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు టెండర్లు తెరవబడును. టెండర్లు క్యాన్సిలు చేయుటకు మరియు వాయిదా వేయుటకు సంఘమునకు అధికారము గలదు. టెండరుతోటి ధరావతు రూ. 25,000/- డ్రాఫ్టు జతచేసి పంపవలెను.

షరతులు మరియు వివరములకు ఈ కార్యాలయము పనిచేయువేళలలో సంఘ బిజినెస్ మేనేజరుగారివద్ద తెలుసుకొన కోరెదము.

సి. బాబురావు - అధ్యక్షుడు
నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, నెల్లూరు-2.



యం. కొండయ్యరాజు
జననము : 4-7-1960
మరణము : 27-9-1984

పంచమ వర్ధంతి

రాజా,
నీవు మమ్ములను శాశ్వతంగావదలి వెళ్ళి ఐదు సంవత్సరములయినను నీ మధురస్మృతులను ఎప్పటికీ మర్చిపోలేం. మీ కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతి.

మిత్రులు
బి. మురళి, బి. వి. చలపతి
వై. బాబురావు,
పి. లక్ష్మికాంతం
నెల్లూరు
వి. రామచంద్రయ్య
ఎస్. శ్రీనివాసులురెడ్డి
శ్రీహరికోట

నెల్లూరు [illegible]

విమర్శకుడు

కేంద్రమంత్రి వచ్చిపోయాడు!

కేంద్ర కమ్యూనికేషన్ల సహాయమంత్రి శ్రీ గిరిధర గోమాంగో సూళ్ళూరుపేటపోస్టాఫీసు భవన సముదాయ శంకుస్థాపనకు విజయవాడనుండి పోయి 28 తేది రాత్రి నెల్లూరులో మకాం చేశారు. ఆయన తెలుగు వచ్చిన ఆంధ్రా సరిహద్దునవున్న ఒరిస్సా వాసట. ఓటమి ఎరుగకుండా వరుసగా లోక్‌సభకు ఎన్నికవుతున్న నిరాడంబర కాంగ్రెస్‌వాది.

గోపనీయమైన విషయం ఏమంటే - మన మాజీ ఎం. పి లు శ్రీ పసం పెంచలయ్య, గౌస్ మొహిద్దీన్ గారలు తప్ప ఆయన్ని మరే కాంగ్రెస్‌వాదీ పలకరించ లేదట. జి. కాం. అధ్యక్షుడుకూడా పోయి నట్లులేదు. కార్యక్రమం ముందుగా తెలియదో, లేక నెన్నా రెడ్డిగారి కార్యక్రమంలో నిమగ్నమైవుండినారోగాని ఆయన్ను స్థానిక కాంగ్రెస్ నాయకులు కలుసుకోలేక పోవడం లోపే!

జి. ప్ర. వ. ఛైర్మన్‌కు బైపాస్ ఆపరేషన్

జిల్లా ప్రజాపరిషత్తు ఛైర్మన్ శ్రీ నేదురుమల్లి నారసింహారెడ్డికి అనుకోకుండా మొన్న 26 తేది హైదరాబాదు అపోలోలో బైపాస్ ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. ఆయన ఆరోగ్య పరిస్థితి బాగున్నదని, ఇన్ఫెక్షన్ రాకూడదని ఆయన ఆరోగ్య విభాగం నుండి 27 తేది రూముకుకూడా మార్చారని తెలుస్తున్నది.

శ్రీ నారసింహారెడ్డి మూడుమాసాలపాటు ఇంగ్లాండు, అమెరికాలలో పర్యటించి ఆగస్టు 9 తేది స్వదేశం చేర్చారు. ఆయన డయబెటిక్ అట; కొలెస్ట్రోల్‌కూడా ఎక్కువగానే వుండేదట; దారిలో నొప్పి కొద్దిగా వచ్చిందట కాని ఆయన దానిని లక్ష్యపెట్టినట్లులేదు. ఆయన కోడలు శ్రీమతి శ్రీలత డాక్టరుగా ఇంగ్లండులో వుంటుంది మొన్న ఏదో వివాహానికి హైదరాబాదు వచ్చివుండిందట. ఇంగ్లండునుండి బైపాస్‌సర్జన్లు ఇద్దరు హైదరాబాదుకు వచ్చి వుండగా, పరీక్షనిమిత్తం నారసింహారెడ్డిని డాక్టర్ శ్రీలత హైదరాబాదుకు రప్పించు కొని, పరీక్షలు జరిపించగా, గుండెకు పోయే ఆరు రక్తనాళాల్లో మూడు మంచి స్థితిలో లేవట్లు తేలిందట. ఇంగ్లండు నిపుణులు వచ్చివున్నందువల్ల వెంటనే ఆపరేషన్ జరిపించారట.

దాదాపు పది బైపాస్ ఆపరేషన్లు వున్నందువల్ల హైదరాబాదు హాస్పిటల్ వారు నిపుణులైన ఇంగ్లండు సర్జన్లను పిలిపించారట. వారు పరికరాలనుకూడా అక్కడనుండే తీసుకొచ్చుకున్నారట. శ్రీ సిద్ధవరపు మధుసూదనరెడ్డి సోదరుడు భాస్కరరెడ్డి కూడా వీరిచేతనే బైపాస్ సర్జరీ చేయించు కున్నారట.

నారసింహారెడ్డి ఆపరేషన్ చేయించుకో వాలని నిర్ణయించుకునిపోలేదు; పరీక్షలు చేయించుకొని తిరిగి వచ్చేయగలమని వెళ్లి ఇంకా తిరిగిరాలేదట.

శ్రీ నారసింహారెడ్డి పరిపూర్ణ ఆరోగ్య వంతులు కావాలని మా ఆకాంక్ష.

జపాన్‌కు మనడాక్టర్లు

అక్టోబరు 7-12 తేదులలో జపాన్ లోని హిరోషిమా, నాగసాకి నగరాల్లో జరగనున్న అంతర్జాతీయ వైద్యుల అణుయుద్ధ నివారణ సప్తమ మహాసభలో పాల్గొనేదుకు ప్రతినిధులుగా నెల్లూరుజిల్లాను డి డాక్టర్ మధుసూదనశాస్త్రి (నెల్లూరు), డాక్టర్ వి. భుజంగేంద్రరావు (గూడూరు) పోతున్నారు. ఇద్దరూ 'సింహాలే'.

నెల్లూరు శాంతి సంఘీభావసంఘం ఈ రోజు నెల్లూరు సభలో పై ఇద్దరు డాక్టర్లకు బాన్ వాయేజ్ చెప్పుతున్నది. మేమూ మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

ఎందుకా కరపత్రం?

24 తేది డాక్టర్ నెన్నారెడ్డిగారి సభ వద్ద ఒక కరపత్రం పంచారట. దానిపై దినపత్రికల్లో శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శ వచ్చేవరకు ఆ కరపత్రం సంగతే తెలియదు. కర్యాలయం సేకరించి చదివాము. కొత్తసంగతులేమీలేవు!

అటువంటివాటివల్ల ఏమి ప్రయోజనం? ఎవరికిలాభం? ఏమిసాధిస్తారు? ఎక్కడో వున్న జనార్ధనరెడ్డిని నిర్హేతుకంగా నాలుగు తిట్టి దకాసికితప్ప మరిదేనికి? వారెవరో అయినా అటువంటిపనులు చేయకుండడం మర్యాద!

శ్రీనాథ జయంతి

అక్టోబరు 2 తేది సా 6-30 గంటలకు టవున్‌హాలులో జరుగుతుంది. విజయవాడ కె. బి ఎన్ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ జి. వి. ఎస్. ఎస్. సోమయాజుల శర్మగారు ఉపన్యసించి శ్రీ వై. వి. రెడ్డిగారి నుండి సన్మానాన్ని స్వీకరిస్తారు.

రాజరాజేశ్వరి బ్రహ్మోత్సవాలు

నెల్లూరు దర్గామిట్ట రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రోత్సవాలు 30 నుండి అక్టోబరు 10 వరకు చాలా వేడుకగా జరుగబోతున్నాయి. 8 తేది దుర్గాలంకారము; 9 తేది మహిషాసురమర్దని; 10 తేది శ్రీ రాజరాజేశ్వరి అలంకారం— ముఖ్యమైన మూడురోజులివి.

శ్రీ కోడూరు వెంకటరామిరెడ్డి ట్రస్టుబోర్డు ఛైర్మన్ అయిన తర్వాత ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ, భక్తజనాకర్షణీయంగావుంది. ఆలయ ఆదాయం పెరిగింది; గత సంవత్సరం రెండున్నర లక్షలట; ఈ సంవత్సరం ఇంకా పెరగవచ్చు. ఒల్లిగవ్వ నిల్వలేని ఆలయ పాలనను చేపట్టిన రామిరెడ్డి ప్రస్తుతం లక్షకు పైగా నిధిని ఏర్పాటు చేసినట్లున్నారు. ఒక పెద్ద దాతద్వారా పెద్దఖర్చుతో అందంగా ఆకర్షణీయంగా కాంపౌండు గోడ కట్టిస్తున్నారు; మరోదాత పూజాద్రవ్యాలు అమ్మకంకొట్లు కట్టించి ఇచ్చారు; చిన్న కళ్యాణ మండప నిర్మాణానికికూడా రామిరెడ్డి సంకల్పించారు. రామిరెడ్డి ప్రశంసనీయమైన సేవ చేస్తున్నారు.

అయినచేత ఇంత ఘనంగా సేవలందుకుంటున్న రాజరాజేశ్వరమ్మ అయిన్ని ఇంకా ఒక మామూలు మునిసిపల్ కాన్వెంటుగానే వుంచిందేమిటో!

తీర్పుకాదు; సలహా!

సూళ్లూరుపేట తాలూకా, వెంగలపాన్నూరులో జరిగిన ఒక మానభంగం కేసులో, బాధితురాలిని పెళ్ళిచేసుకోమని నిందితుడ్ని ఆదేశిస్తూ జిల్లా జడ్జి శ్రీ ఎస్. జయరామిరెడ్డి తీర్పుచెప్పారని ఒక దినపత్రికలో వచ్చినవార్త జిల్లాలో సంచలనం సృష్టించింది.

వెంగలపాన్నూరులో 1984 మే 3 తేది పొలాల్లో కాపలావున్న ఒక పద్నాలుగేళ్ళ పసిపిల్లను, అదేగ్రామానికి చెందిన ఎస్. కృష్ణయ్య అనే పదహారేళ్ళ పిల్లవాడు మానభంగం చేశాడని కేసు. దీనిపై గూడూరు కోర్టు ఆ పిల్లవాడికి జైలుశిక్ష విధించింది. కేసు, జిల్లాకోర్టుకు అప్పీలుకు వచ్చింది. విచారణ జరుపుతున్న జిల్లా న్యాయమూర్తి, మానభంగం కేసులలో మహిళలకు జరుగుతున్న అన్యాయం గురించి వ్యాఖ్యానించారు. మగవాడికి శిక్షపడినా, జైలునుంచి వచ్చిన తర్వాత పెళ్ళిచేసుకుని, జీవితంగడుపుతాడు; శీలం పోగొట్టుకున్న యువతికి ఏరూపంగానూ న్యాయం జరగదు; అందువల్ల వీరిద్దరికి పెళ్ళిచేయడంద్వారా సాంఘిక న్యాయం సాధించగలమేమో పరిశీలించవలసి వుంది, ఈకేసులోని బాధితురాలు, నిందితుడి తల్లిదండ్రులతో ఈ విషయం సంప్రదించడం బాగుంటుంది అని మాత్రమే న్యాయమూర్తి వ్యాఖ్యానిస్తూ ఇద్దరు తల్లిదండ్రులనూ అక్టోబరు 8తేది కోర్టుకు రమ్మని సూచిస్తూ కేసు వాయిదావేశారు.

న్యాయమూర్తి చెప్పింది సలహాయే తప్ప, తీర్పుకాదు. నిందితుడి తరపు వకీలు శ్రీ వి. అనంతరామయ్యకూడా ఈ విషయం ధృవపరచారు. పెళ్ళిచేసుకోమని న్యాయమూర్తి నిందితుడిని ఆదేశించలేదు.

ఐస్‌ఫ్యాక్టరీకి అడ్డంకులు— ఎందుకింత దౌర్జన్యం?

రెడ్డిగుంటరోడ్డులో 10 లక్షలరూపాయల పెట్టుబడితో ఐస్ ఫ్యాక్టరీ నిర్మించడానికి కొందరు వైశ్యులు ప్రయత్నిస్తుంటే-వారిని ముప్పుతిప్పలుపెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగిస్తున్నారు తెలుగుదేశం నాయకులు. వీళ్లు 1988 లోనే మునిసిపల్ లైసెన్సు, బిల్డింగ్ ప్లాన్, ఫ్యాక్టరీ లైసెన్స్, ఇంతస్ట్రియల్ లైసెన్స్ వగైరాలన్నీ పర్చాయట. కాని, ఫ్యాక్టరీలో చేపలు ప్యాక్‌చేస్తే కంపుకొడుతుందని ఎవరో ఫిర్యాదు చేయడంతో భవననిర్మాణంపని ఆపమన్నారట. తర్వాత అధికారులు నాయకులు రావడం, విచారణలు జరపడం ఏడాదిపాటుజరిగింది. ఫ్యాక్టరీ ఆవరణంలో చేపలు ప్యాక్‌చేయబో మనికాగితంవ్రాయించుకొని, భవనం కట్టుకోమని చెప్పారట. మొన్న 21 తేది పని మొదలుపెట్టేసరికి స్థానిక తెలుగుదేశం కౌన్సిలర్‌వచ్చిఅడ్డుపడ్డాడట. విసిగిపోయిన ఫ్యాక్టరీ యజమానులు పోలీసు ఫిర్యాదు పెద్ద రగడైంది.

మరుసటిరోజు ఫ్యాక్టరీ యజమానుల తరపున పోలీసుస్టేషన్‌కు వెళ్ళిన పేరూరి వరసింహులు అనే కాంగ్రెసు వైశ్యుడిని నవాబుపేటలో దారికాచి కొట్టారట. దీనికి నిరసనగా, షాపులు, కులాలతేడా లేకుండా స్టోన్‌హౌస్‌పేటవ్యాపారం దగ్గర అంగళ్ళు, మిల్లులు మూసివేసి బంద్‌ప్రకటించారు. ఉద్రిక్తత పెరగడంతో, వర్షకు కారకుడైన కౌన్సిలర్ సంక్రాంతి కల్యాణ్‌ను పోలీసులు అరెస్టుచేశారు. అతడ్నివదలిపెట్టి, తన్నులుతిన్న పేరూరి వరసింహులును అరెస్టుచేయాలని తెలుగు దేశం నాయకులు పోలీసులపై వత్తిడి తెచ్చారట. టౌన్ సి. ఐ. ఈ అన్యాయపు ఒత్తిడికి ఒప్పుకోకుండా - నా టోపీ బొత్తా మీకు యిస్తాను, మీరే అరెస్టు చేయండి అని తిరుక్కున్నారట.

ఒక చిన్నపరిశ్రమ స్థాపనకు ఇన్ని అడ్డంకులు కల్పించడం, దౌర్జన్యం చేయడం ఏమిటి? ఇది మంచిపద్ధతికాదు; ఈ చెడు ప్రయత్నాలు మానుకోండి!

వర్షం

నెల్లూరులో 23, 26, 27, 28, 29 తేదులలో మొత్తం రెండువదున్ల(శెంమి పీ) వర్షం కురిసింది.

నీటిమట్టం

సోమశిల రిజర్వాయరు	27 టి ఎం. సి.
,, క్రిందకు విడుదల	68850 క్యూ.
కలిగిరి రిజర్వాయరు	17 . 7 అ.
సర్వేపల్లి ,,	5 . 4 అ.
నెల్లూరు చెరువు	14 . 5 అ.
సంగం ఆనకట్టమీద	1 . 6 అ.
నెల్లూరు ఆనకట్ట	మట్టం

ఏట్లో నీటిప్రవాహం పెరగవచ్చు.

నెల్లూరు బజారు

మొలగొలుకు (9672) పుట్టి	3000.00
,, (9674)	2800.00



ఏ సి వర్ధంతి సభలో కృషిపండిట్ కోడూరు దశరధరామరెడ్డికి సన్మానమంద జేస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా శాసనసభ్యుడు పి. సాంబశివరావు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఆనం వివేకానందరెడ్డి, కళ్యాణి ఫిలిమ్స్ ప్రసన్న కుమారరెడ్డి, అల్పయ్యరెడ్డి.

స్మృత్యంజలి



గిద్దలూరు పెంచలమ్మ — కోలగట్ల పెంచలయ్య

18-9-1967 తేది — 28-9-1988 తేది

పరమపదించిరి.

వారి పవిత్రాత్మలకు శాంతి
కలుగజేయమని దేవుని ప్రార్థిస్తూ.
కె. సంపూర్ణ : చెల్లెలు
కారిపోతు రాజేశ్వరరావు : బావమరిది

టెండరు ప్రకటన

నెల్లూరుజిల్లా ఇందుకూరుపేటమండలంలోని నిడుముసిలి గ్రామపంచాయతీలోని యీక్రింద కనబరచిన పనులకు 5-10-89 తేది మధ్యాహ్నం 3.00 గంటల వరకు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

పని వివరము

నిడుముసిలి గ్రామపంచాయతీలోని కొళాయి వేస్టునీరు పోవుటకు మురుగు కాలువల నిర్మాణం.

ఎస్టిమేటు మొత్తం : రూ 6,000/-
టెండరు ధరావత్తు : రూ 150/-

ఇతరవివరములు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

చిరమన శివకోటారెడ్డి,
సర్పంచ్
నిడుముసిలి గ్రామపంచాయతి



శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం

దర్గామిట్ట : : నెల్లూరు-4 ఫోన్ : 2016

నవరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వానము

30-9-1989 నుండి 10-10-1989 తేది వరకు

శ్లో॥ అంబా శాశ్వత ఆగమాది వినుతా ఆర్యా మహాదేవతా। యా బ్రహ్మాది పిపీలికాంత జననీ యావై జగన్మోహిని।
యా పంచ ప్రణవాది రేఫజననీ యాచిత్కళామాలినీ। ధీద్రూపి పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

ఆర్యా! స్వస్తి! సింహపురి దర్గామిట్టలో వేంచేసియుండు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానమునందు నవరాత్రి బ్రహ్మోత్సవములు శ్రీ శుక్లనామ సం॥ ఆశ్వయుజ శుద్ధ ప్రతిపత్ 30-9-89 తేది శనివారము మొదలు 10-10-89 తేది మంగళవారము వరకు జరుగును. ప్రతిదినము ఉదయం 8 గం॥ నుండి 12 గం॥ వరకు విశేష నవావరణ అష్టోత్తర సహస్రనామార్చన పూజలు జరుగును. కావున భక్తులు, ఉభయకర్తలెల్లరు పాల్గొని కార్యక్రమములు జయప్రదముచేసి శ్రీ రాజరాజేశ్వరిదేవి కరుణాకటాక్షములకు పాత్రులగుదురని ప్రార్థించుచున్నాము.

- ఉత్సవ కార్యక్రమములు -

తేది	వారము	తిధి	అలంకారము	ఉభయకర్తలు
30.9.89	శనివారం	పాడ్యమి	ఉ॥ 10.30 మొదలు 12 గంటలలోగా కలశస్థాపన, బండి అలంకారము	శ్రీ ఆర్. వెంకటేశ్వరరావుగారు, పోస్టల్ కాలనీ, నెల్లూరు-4
1.10.89	ఆదివారం	విదియ	భవానీ అలంకారము	శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి, సుధాకరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి
2.10.89	సోమ	తదియ	గాయత్రి అలంకారము	శ్రీ అనపల్లి అశోక్‌కుమార్ రెడ్డిగారు, కోవూరు
3.10.89	మంగళ	చతుర్థి	అన్నపూర్ణ అలంకారము	శ్రీమతి దేవిరెడ్డి శైలజమ్మగారు, మద్రాసు
4.10.89	బుధ	చతుర్థి	,,	శ్రీ సన్నపురెడ్డి పెంచలరెడ్డి, పోస్టల్ కాలని, నెల్లూరు-4
5.10.89	గురు	పంచమి	గజలక్ష్మి అలంకారము	శ్రీ పి. ఓబులరెడ్డిగారు, మేనేజింగ్ డైరెక్టరు, ఇండో నేషనల్ లిమిటెడ్, (నిప్పో), నెల్లూరు
6.10.89	శుక్ర	షష్ఠి	కాళికాదేవి అలంకారము	శ్రీ దెన్నారెడ్డి సతీష్‌కుమార్ రెడ్డిగారు, ఇండికేర్ మెడికల్స్, నెల్లూరు
7.10.89	శని	సప్తమి	సరస్వతి అలంకారము	శ్రీ మధుసూదనరెడ్డిగారు వారి శ్రీమతి రజని అమెరికా వాస్తవ్యులు C/O. వెంకన్న
8.10.89	ఆది	అష్టమి	దుర్గా అలంకారము	శ్రీ ఎ. గోపాలరెడ్డిగారు, రామమూర్తి నగరు, నెల్లూరు
9.10.89	సోమ	నవమి	మహిషాసుర మర్దనీ, సుహాసినీపూజ, పూర్ణాహుతి	శ్రీమతి ఆనం అమ్మణమ్మగారు ప్రొ॥ సుందర్ టీలక్స్, నెల్లూరు
10.10.89	మంగళ	దశమి	శ్రీ రాజరాజేశ్వరి అలంకారము, శమీపూజ, పారువేట గ్రామోత్సవము	శ్రీ జక్కా కోదండరామిరెడ్డిగారు, పద్మాలయ, నెల్లూరు

- ప్రత్యేక కార్యక్రమములు -

తేది వారము	సమయం	కార్యక్రమము	ఆర్థిక సహాయము చేసినవారు
30-9-89	రాత్రి 7 గం॥ నుండి	హరికథాసామ్రాట్ శ్రీమతి యం. లలితకుమారి భీమవరంవారిచే హరికథ	శ్రీ ఆర్. వెంకటేశ్వరరావుగారు బి.ఎ., పోస్టల్ కాలనీ, నెల్లూరు
1-10-89 ఆదివారం	రాత్రి 7 గం॥ నుండి	విశ్వవిఖ్యాత నృత్యకళాకారిణి శంకరాభరణ సినీనటి మంజుభార్గవి బెంగుళూరు గారిచే కూచిపూడి నృత్యం	శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డిగారు, సుధాకరరెడ్డిగారు శ్రీనివాసులురెడ్డిగారు, నెల్లూరు
2-10-89 సోమవారం	రాత్రి 7 గం॥ నుండి	భరతనాట్య విశారద శ్రీమతి త్రివేణి లక్ష్మణ్ మద్రాసువారి బృందంచే దమయంతీ స్వయంవరం నృత్యనాటిక ప్రదర్శన	శ్రీ అనపల్లి అశోక్‌కుమార్ రెడ్డిగారు, కోవూరు
3-10-89 మంగళవారం	రాత్రి 7 గం॥ నుండి	అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన వేణుగాన విద్వాంసులు వల-కుంజుమణి (సిక్కిల్ సిస్టర్స్) మద్రాసు వారిచే వేణుగాన యుగళం	దేవస్థానము
4-10-89	రాత్రి 7 గం॥ నుండి	హాస్యరస బుర్రకథ విద్వాంసులు నెల్లూరు బ్రదర్స్ (ముమ్మడివరం)వారిచే బుర్రకథ	శ్రీ సన్నపురెడ్డి పెంచలరెడ్డిగారు, నెల్లూరు
5-10-89 గురువారం	రాత్రి 7 గం॥ నుండి	శ్రీ కె వీరమణి & పార్టీ మద్రాసు వారిచే భక్తిరస మంజరి	శ్రీ పి. ఓబులరెడ్డిగారు, మేనేజింగ్ డైరెక్టరు, ఇండోనేషనల్ లిమిటెడ్ (నిప్పో) నెల్లూరు
6-10-89 శుక్రవారం	రాత్రి 7 గం॥ నుండి 8 గంటల వరకు	కళాభిజ్ఞ శ్రీ కె. కళాధర్ నెల్లూరు వారిచే మూకాభినయం (మైమ్) ప్రదర్శన మరియు	
	రాత్రి 9 గం॥ నుండి	విజయదుర్గా నాట్యమండలి విజయవాడ వారిచే మాయాబజార్ అను పౌరాణిక నాటకం	శ్రీ దెన్నారెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డిగారు ఇండికేర్ మెడికల్స్ అండ్ డిస్పోజబుల్స్, నెల్లూరు.
7-10-89 శనివారం	రాత్రి 7 గం॥ నుండి	కుమారి సుచిత్ర (సినీనటి ప్రేమకావ్యం) కుమారి భవాని మరియు మాస్టర్ సుధీర్‌లచే కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శన	దేవస్థానము
8-10-89 ఆదివారము	రాత్రి 7 గం॥ నుండి	కర్ణాటక సంగీతములో గొప్ప పేరుగాంచిన గాయనీమణులు (మద్రాసు) రాధ, జయలక్ష్మి గాత్రయుగళం	దేవస్థానము
9-10-89 సోమవారము	రాత్రి 7 గం॥ నుండి	ప్రసిద్ధ కూచిపూడి నృత్య విద్వాంసులు ప్రపంచ విఖ్యాతిగాంచిన కళాకారులు పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ బృందం వారిచే కూచిపూడి నృత్యనాటిక భామాపరిణయం	శ్రీ ఆనం గోపాలకృష్ణారెడ్డిగారు మద్రాసు
10-10-89 మంగళవారం	రాత్రి 7 గం॥ నుండి	బాలగంధర్వ, సాటిలేని కర్ణాటకసంగీత యువచక్రవర్తి, చిన్నతనములోనే ప్రపంచ పర్యటనలుగావించి తన సంగీతములో ఓలలాడించిన శ్రీ యు శ్రీనివాస్ వారి బృందముచే (మద్రాసు) "మాండలిన్ సంగీతకచేరి"	శ్రీ జక్కా కోదండరామిరెడ్డి "పద్మాలయ" నెల్లూరు

12-10-89 తేది గురువారం, మధ్యాహ్నము 12 గంటలకు దేవస్థానం వారిచే అన్నదానం

విద్యుత్ అలంకారం : శ్రీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు అండ్ పార్టీ, కాపువీధి, నెల్లూరు   పుష్పాలంకరణ : శ్రీ న దనం పట్టయ్య, పత్తేఖాన్‌పేట, నెల్లూరు
మంగళవాద్యం : శ్రీ కె. రమణయ్య అండ్ పార్టీ   అలంకార సమర్పణ : శ్రీ యం. కృష్ణమూర్తాచార్యులు అండ్ సన్స్ దర్గామిట్ట, నెల్లూరు.

... భవదీయులు ...

కోడూరు, వెంకటరాఘవరెడ్డి, చైర్మన్, పనుపులేటి మాధవయ్య, బాలాదవ్ నరేంద్రప్రసాద్, ఉగ్గుమూడి వసుంధరమ్మ
వీటుకూరు భాగ్యలక్ష్మి, ట్రస్టుబోర్డు సభ్యులు

విజ్ఞప్తి : దేవాలయమునకు విచ్చేయు భక్తులు క్రమశిక్షణతో నడుచుకొనవలయును. కానుకలు చెల్లించువారు ఆఫీసులో చెల్లించి అచ్చు రశీదు పొందవలయును.

గమనిక : దేవస్థానము వారిచే గ్రామోత్సవ సమయములో శ్రీ సాంబశివరావు అండ్ పార్టీ, తెనాలి వారిచే ప్రత్యేక బ్యాండు నిర్వహించబడును.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రూ. 75-00
ఆరునెలలకు .. 40-00
విడి ప్రతి రూ. 1-50

కావలి ప్రి. డి. ము. కోర్టులో

E P 108/89 O S 24/78

విజయలక్ష్మి ఫైనాన్సు కార్పొరేషన్, రెప్ర జెంటెడ్ బై పార్టనర్స్, కావలి - పిటిషనరు

Vs

కండ్లగుంట రామసుబ్బయ్య - రెస్పాండెంటు

కండ్లగుంట రామసుబ్బయ్య, పాటూరు కోటపల్లి గూడూరు, నెల్లూరు జిల్లా అను వారికి

ఈ నెంబరున పిటిషనర్లు పిటిషను పెట్టి సి రాటాకు జీతం ఇటాచి కోరియున్నం దుకు మీకు 021 R48 CPC నోటీసు నిమిత్తం 5-12-89 తేదికి వాయిదా వేయ బడినది. ఆ రోజున ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసియున్నది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

—మొరలి యాశ్వరప్రసాద్, పిటిషనరు అడ్వకేటు

In the Court of the Addl. District Judge of Anantapur

A. S: 14/89

N. Guruvaiah -Appt.

And

Neelamma & others -respondent

Notice to 1st respondent

To

Neelamma wife of Nanjjappa, aged 60 years, lingayat, Jalivanka, H/o. Galagala, Rayadurg Tq.

Please take notice that the above appeal stands posted to 23-10-89 at 10-30 A M. In dafant of your appearance the matter will be heard exparte

-G. R. Viswamurthy
Advocate for Appt.

ఉచిత శిక్షణాశిబిరము

కాంతి షైలరింగ్ ప్రింటింగ్ మున్నగు వాటిలో శిక్షణ పొందుటకు మహిళల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎస్. సి. ఎస్. టి. బి సి లకు ప్రత్యేక సదుపాయం కలదు. అప్లికేషన్ ఫారములు అందుబాటులో కాంతి మహిళా మండలి (రిజిస్టర్ 19/70) వెంకటేశ్వర నెల్లూరు. 4 నుండి పొందవచ్చును

ఫోన్ : 6824 — ప్రెసిడెంట్

ఎ. రాజేశ్వరమ్మ.

In the Court of the Subordinate Judge, Madadanapalli

O E P 29/89 O S 113/88

Indian Bank- Punganur Branch, Punganur.
-Decree-Holder.

1) V. Sidda Mallappa S/o. Reddeppa, Punganur.
2) T. S. Jaffar, S/o. Dastagiri Sab, Mosue Street. Punganur -J.D.Rs.

NOTICE

పై దావాలోడిక్రీ బ్యాంకువారు ప్రతి వాదులైన మీపై అమలు పనవి దాఖలు చేసియుండేటందున, దా వా ది క్రీ కా కీ విషయమై మీ ఆక్షేపణలు తెల్పుకొనుటకు గాను పై కోర్టువారి యెదుట 17-10-89 తేదిన మీరు వకీలుద్వారాగానీ, పరోక్షముగానీ హాజరయి ఆక్షేపణలు తెల్పుకో వలసినది. ఇందుకు తప్పినంతట మీపై పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

—వి సూర్యనారాయణరావు,
—యం. విజయకుమార్,
—పి యస్. బాలాజీకుమార్
వాది తరఫు అడ్వకేట్లు, పుంగనూరు.

ప్రకటన

క్రింది షెడ్యూలు దాఖలా భూమి ని 16-7-89 తేది గల అగ్రిమెంటు ద్వారా అన్నమేడు గ్రామ వాస్తవ్యుడు కలపాటి రత్నయ్య, అతని మైనరుకుమారుడు కల పాటి పరశురామయ్యనుండి రు 42,000లు (అక్షరముల రూపాయలు నలభై రెండు వేలు) లకు అన్నమేడు గ్రామ కాపురస్తుడు పిగిలాం వెంకటేశ్వర్లు తన పేరటికి విక్ర యించుకొనుటకు హక్కుగలిగియున్నాడు. అగ్రిమెంటులో కనిన విక్రయ ప్రతిఫలము లోనికి చెల్లుగా రొక్కరూపేనా కలపాటి రత్నయ్యకు రూ 5000/-లు అగ్రిమెంటు తేదిన చెల్లించియున్నాడు.

సదరు భూమిని కలపాటి రత్నయ్య ఇతరులకు విక్రయింప నిశ్చయించినట్లు తెలియుచున్నది. అట్లు విక్రయం చేసినను సదరు విక్రయం చెల్లనేరదు. ఒక వేళ విక్రయము జరిగినను అట్టి విక్రయంవలన పిగిలాం వెంకటేశ్వర్లు హక్కు భంగకరము చేయజాలదని ఇందుమూలముగా తెలియ జేయడమైనది. షెడ్యూలు

నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, నాయుడు పేట సబ్‌రిజిస్ట్రేషన్, వాయుడు పేట మండలం, అన్నమేడు గ్రామంలోని పట్టానెం. 85 నం॥, సర్వేనెం. 206/2, య 2-08 లు, పట్టా నెం. 510, సర్వే నెం. 206/8, య 0-81 లు కల్లు య 2.87 సెంట్ల భూమిలో విక్రయించిన భూమి య 1-50 సెంట్లకు హద్దులు.

(తూ) పిగిలాం వెంకటేశ్వర్లు భూమి కొంతవరకు, పంటకాలువ కొంతవరకు. (ద) వట్టిపు మస్తాన్ పొలం (ప) కలపాటి రాపిరు భూమి (ఉ) పిగిలాం వెంకటేశ్వర్లు పొలం. —ఎం. ఎస్. వటరాజు అడ్వకేట్-గూడూరు

శివారెడ్డి పద్యాలు

జాషువా జన్మదినము

కంఋజనిత జాన్వ కందరోక్మర నేత
కర్ణమున్నె • వాక హెలకోన
పాకతుడకు వేరు వంహారమున్నర్ల
ఉప్పతేటు ప్రతిరి అయ్యె కవిత!

విశ్వయోగ్య కీత మయే నిమ్ము దర్శించ
విశ్వదా కొకసారి విద్దె సకల,
ప్రతిదినమ్ము నీరు వర్షాల్లో గర్భాల్లో
మునిగి తేలుతుంట మురక కవిని

కూర్చవచ్చు నరుడు కోట్లాది ద్రవ్యాన్ని
సకల శాస్త్రములను చదువవచ్చు
అబ్బటోదు కవిత అది జన్మజన్మాం
తోముఫలము నిక్కమూరనమ్ము!

ఓపమాని వచ్చిరాపోయ్. పెద్దోళ్ళ
కాలపోయ్ నేను కవినిగాదు
కవివరేణ్యు జాషువ కవనాన్ని వివరించి
చెప్ప చూపినాడు చేరగాదు!

మా జమీన్‌రైతు

అందరం చేసి పేమేము వ్రాసింది
మా జమీను రైతు మమ్ము గూర్చి
ఉన్నమాట చెప్పితె పుణూరు అచ్చిరా
దని ప్రతీతి, కాదు అతిశయోక్తి!

అదపిల్లంటె అపేక్ష కాదన్న
అందచందమంటె దండికాస్తి
అంతవరకె, తప్ప అది పెద్ద నేరమ్ము
క్రిందరాదు, పేల కీచులాట!

సింహపురి సమస్యలు

(4వ పేజీ తరువాయి)

శ్రీ పి. పోలయ్య వంటివారు ఈ విషయమై వినియోగదార్ల వద్ద సంతకాలు సేకరించి టెలిఫోన్‌శాఖ ఉన్నతాధికార్లకు వ్రాసి వున్నారు. కాని నెంబరుగడచిపోతున్నా టెలి ఫోన్‌శాఖ ఈవూసే పట్టించుకున్నట్లులేదు.

స్థానికంగావున్న ఎస్.డి ఓ టి. గారు వినియోగదార్ల ఈ ఖారాన్ని, ఆందోళనను గుర్తించి వెంటనే ఈ విషయమై చర్యలు తీసుకోవాలి. నెల్లూరు శాసనసభ్యులైన శ్రీ కె. వి. సుబ్బారెడ్డి రాష్ట్ర టెలిఫోన్ సలహా సంఘంలో సభ్యులుగా వున్నారు. టవున్ పెరుగుదల విషయం, టవున్‌తో బాటు ఫోన్ సౌకర్యం విస్తరిస్తున్న విషయము ఆయనకు ఒకరు చెప్పవలసిన అవసరంలేదు. తనంతటతానే ఈసమస్యను చేపట్టి ఆయన నెల్లూరీయులకు సహాయపడ వలసింది. ఇప్పుడైనా ఆయన ప్రత్యేకంగా శ్రద్ధవహిస్తారని ఆశిస్తాము

బిళ్ళలమీద ముద్ర కొట్టడమేలేదు!

పోస్టాఫీసుల్లో, కనీసం డెలివరిఆఫీసైన పెదపోస్టాఫీసులోకూడా కార్డులు కవర్ల పంటి వాటిమీద అంటించే బిళ్ళలమీద ముద్రేకొట్టకంలేదు. అసలుకొట్టినా అంతా ముద్దగావుండడంతప్ప, పోస్టాఫీసుపేరు, తేది తెలియనే తెలియదు! ముద్రకొట్టని దానివల్ల ఒకవిధంగా నష్టానికి మరో విధంగా దుర్వినియోగానికి ఆస్కారం ఏర్పడుతున్నది. ముద్రకొట్టకుండే ఆ బిళ్ళను అతికినదాడు మళ్ళీ వాడుకోవచ్చు; దీనివల్ల పోస్టల్‌శాఖకు నష్టం ముద్రకొట్టని బిళ్ళలను పోస్టాఫీసులోనే కొలుచుకొని, జాబులు చెత్తబుట్టలోవేసి, ఆ బిళ్ళలను బయట అమ్మితనే ప్రమాదంవుంది; ఈ విధంగా దుర్వినియోగం!

నిరాధారంగా వ్రాయడంలేదు. సెప్టెం బరు 1 తేదీ మా అడ్రసుకే పోస్టు చేసు కున్న 'జమీన్‌రైతు', 2 తేది బిళ్ళమీద ముద్రలేకుండానే చేరింది; పదిహేను పైసల బిళ్ళ అది! ఆగస్టు 31; సెప్టెంబరు 8, 3 తేదీలలో నిజామాబాదులో పోస్టు గావించ బడిన 'హిందు' పత్రిక బిళ్ళలమీద ఎక్కడా ముద్ర లేదు! ఈవిధంగా నిత్యం అనేకం వస్తున్నాయి!

అసలు పోస్టుచేస్తున్న జాబులు సరిగా చేరడంలేదన్న ఫిర్యాదు వచ్చినపుడు ఒక విషయం తెలిసింది. నెల్లూరు పెద్ద పోస్టాఫీ సులో జాబులమీద బిళ్ళలు పూతబెంకి అమ్ముకొనే ముఠా ఒకటున్నది అన్నారట. ఆ వ్యాపారం ఖారీఎత్తునసాగుతున్నట్లుంది. ఒకసారి రెండువందలరూపాయల విలువైన పోస్టుబిళ్ళలు తెచ్చిస్తానని ఒక దళారి అడి గాడట. ఎక్కడివి అంటే, అసలు సంగతి బయటపడింది!

బిళ్ళలు దొంగిలించి జాబులైనా పోస్టు చేస్తే, "నాట్ పెయిడ్" క్రింద చేరవల సిన వారికి తప్పకుండా చేరుతవి. అట్లా కాక బిళ్ళలు జేబిలోవేసుకొని, జాబులు చించిపారేస్తే ఏమిటావాలి? పోస్టల్ శాఖ వున్నతాధికార్లే కాదు; ట్రేడ్ యూనియన్ సంఘాలు పెట్టుకొని తమ హక్కులకోసం పోరాడే తపాలా వుద్యోగులసంఘం కూడా ఈ నీచమైన కార్యాలు జరక్కుండా అరి కట్టడం వారికి గౌరవప్రదంగా వుంటుంది!

అరవిందంటే వునుదు అంటలమల్లన్న అని — ఇండియా సంగతి చెప్తున్నావు, ఇంగ్లండు సంగతి చూడు అంటున్నారు న్యాయవాది శ్రీ వి. అనంతరామయ్య. అనంతరామయ్యకు లండన్ నుండి అందంగా ఆకర్షణీయంగా ముద్రింపబడిన బ్రిటిష్ పార్లమెంటు భవనంగల ఒక కార్డు వచ్చింది. సెప్టెంబరు 9 తేది అని వ్రాసి వున్న ఆ కార్డు నెల్లూరులో 22 తేది అయ నకు బట్వాడా అయింది, దానికి అంటించ బడివున్న 27 సెంట్ల పోస్టుబిళ్ళ దాం చక్కగావుంది. విశేషమనండి, విడ్డూర మనండి— లండన్ నుండి నెల్లూరుకు ప్రయాణించిన ఆ కార్డుమీద ఏ పోస్టల్ ముద్రా లేదు! ఎందరి కళ్ళుగప్పి అది భద్రంగా అనంతరామయ్య చేతికి ఎట్లా చేరిందో చూడండి!

నిర్లక్ష్యము బాధ్యతారాహిత్యమనే అవలక్షణాలు ఒకదేశానికి, ఒక ప్రాంతా నికికాకుండా, ప్రపంచవ్యాప్తంగా వున్న ట్లున్నాయి! ★

నెల్లూరు సంగతులు

(4వ పేజీ తరువాయి)

వేదాయపాళెం అగ్నినష్టం. రౌడీల దుర్మార్గమా?

వేదాయపాళెంలో సైకిల్‌షాపు నడుపు కుంటున్న పూరి సుబ్బయ్య అనే వ్యాపారి ఇల్లు, సైకిల్ రిపేరుషాపు 10 తేది అర్ధ రాత్రి తగలబడిపోయాయట. తనంటే గిట్టని కొందరు రౌడీలు పెట్రోలుపోసి నిప్పంటిం చారని సుబ్బయ్య ఆరోపణ. ఈ మంట లలో 25 సైకిళ్ళు, 3 మోటార్ సైకిళ్ళు, ఇంట్లోని సామాను తగలబడిపోయాయట. 60 వేల నష్టమని అంచనా.

ఇంత దుర్మార్గానికి ఒడికట్టిన వారెవరో తెలుసుకొని, వారిమీద చర్యతీసుకోవడం పోలీసు బాధ్యత!

వ్యాపారుల బంద్

రాజకీయవాదులు చేసే బంద్‌లలో తరి బాధితులు వ్యాపారులు; అయితే వారు బంద్ చేస్తేమాత్రం- అనుకున్నవాడులేడు. 18 తేది, అఖిలభారత వ్యాపారసంఘాల ఆదేశానుసారం టౌన్‌లోని వ్యాపారు లందరూ తమ అంగళ్ళు మూసివేసి ఊరే గింపు జరిపి కలెక్టరుకు మెమోరాండం సమర్పించారు. సింహపురి వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ డి లక్ష్మీనారాయణ, ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ పేరూరి నరసింహులు ఈ బంద్‌కు నాయ కత్వం వహించారు. కిరాణా జనరల్ మర్చంట్స్, రైస్ మిల్లర్స్, దాల్‌మిల్లర్స్ అసోసియేషన్లుకూడాబంద్‌లోపాల్గొన్నాయి ★

సందడి

నవరాత్రి పూజలు

30 తేది నవరాత్రులు ప్రారంభం.

నవాహ్నకదీక్షతో పూజలు జరుపుకొనే వారికి 8 తేది రాత్రి నవమి కలశోద్వా సన. మూలానక్షత్రము నుండి మూడురో జులు పూజలు జరుపుకొనేవారికి 9 తేది సోమవారం ఉదయం పూజానంతరం కలశోద్వాసనము.

అశ్వయుజ శుద్ధం-

సెప్టెంబరు 30 శని పాడ్యమి రా. 2.43 గం. వ.

అక్టోబరు తిథులు

1 ఆది విదియ రా. 5.00 గం వ.
2 సోమ తదియ పూర్తి.
3 మంగళ తదియ ఉ. 7.20 గం. వ.
4 బుధ చతుర్థి ఉ 9.15 గం. వ.
5 గురు పంచమి ఉ. 10.40 గం. వ.
6 శుక్ర షష్ఠి ప 12.28 గం. వ.

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ



"రావుగారింట్లో రౌడీ"— కొత్తగా కలుసుకున్న పాత సినిమా జంట అక్కినేని, వాణిశ్రీ

మనిషి బ్రతుకు ఇంతేనా!

సెప్టెంబరి 14న స్వర్గీయ ఆత్రేయ గృహం ముందు ఓ టాక్సీవచ్చి ఆగింది. అందులోంచి దిగిన ముగ్గురిలో ఓ మధ్య వయస్కురాలుంది. ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి. తాను వెక్కి వెక్కి ఏడ్వడం ఇతరులకు తెలీకుండా చీర కొంగుతో నోరు కప్పుకుంది... ఏ జీవిత భాగస్వామిని ఏనాటికైనా కలుసుకుంటానని ఆమె 14 ఏళ్ళుగా ఎదురుచూస్తూ వచ్చిందో, ఆయన కడసారి చూపులకు సైతం ఆమె నోచుకోక పోయింది. శ్మశానానికి వెళ్ళి అంజలి ఘటించడం తప్ప ఆమె చేయగలిగిందేమీ లేక పోయింది.

ఆమె మేనత్త కొడుకు ఆత్రేయతో 1940లో ఆమె వివాహం జరిగింది. అప్పుడామె వయసు 12 ఆత్రేయ వయసు 20. నాటకాలమీది వ్యామోహంతో ఆత్రేయ స్థిరంగా ఏ ఉద్యోగంలోనూ ఉండక పోయినా ఆయన కష్టాలలో పాలుపంచుకున్న ఆమె 14 ఏళ్ళ క్రితం తప్పనిసరి పరిస్థితులలో వదలి పుట్టింటికి వెళ్ళిపోవలసి వచ్చింది ఈ మధ్యకాలంలో అప్పుడప్పుడు ఆత్రేయ ఆమె యోగక్షేమాలు తెలుపమని ఉత్తరాలు రాసేవారు. ఆమెరాసిన ప్రత్యుత్తరాలు ఆత్రేయకు అందేవో లేదో ఆమెకు తెలీదు.

ఆమపేరు కిళాంబి పద్మావతి

'ఏకస్నీ దివసాల ఏగాథ వుంటుందో'!

ఆత్రేయపల్ల ఎన్నో చలనచిత్ర సంస్థలు ఉద్ధరించాయి. ఎందరో కోటీశ్వ

> **అస్తమించిన ఆత్రేయసంగతిఎవరూ పట్టించుకోలేదు!**

రులయ్యారు. కాని మద్రాసులో జరిగిన ఆయన సంతాపసభకు పట్టుమని పది మందైనా హాజరవలేదు. ఆయన సజీవంగా ఉన్నంతవరకు ఆయన పాటకోసం ఆయన ఇంటిచుట్టూ తిరిగిన ఎందరో ఆయన అస్తమించారని తెలిశాక ఆయన విషయం కించిత్తయినా పట్టించుకోకపోవడం ఎంతైనా శోచనీయం.' తాను మథనపడి, స్పందించి, తక్కువ పదాలతో ఎక్కువ అర్థంవచ్చేలా రాయగల ప్రతిభ ఆయనొక్కరి సొత్తు. తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలుస్తుంది,'' గద్గద స్వరంతో అంది కళాభినేత్రి శ్రీమతి వాణిశ్రీ; నివాళులర్పిస్తూ మల్లెమాల అశ్రుజలి ఘటించారు—

''మాటలనే పాటలుగా
మాటలనే మంత్రములుగా
మలచగలిగియుఁ – మాటలునేర్వనివ్యక్తి
ఈనాటికి మననెల్ల విడిచి నాకమునేరెఁ''

సినీ వివాదం పరిస్థితి

మ్యూజిక్, స్టంట్, డ్యాన్స్ తదితర విభాగాలకు చెందిన సమస్యలన్నీ యథాతథంగానేవున్నాయి. లైట్‌మెన్లు సాయంత్రం 6 గంటలతర్వాత, ఆదివారాలనాడు పనిచేయడానికి నిరాకరించడంతో నిర్మాతలు మరింత ఇరుకునపడ్డారు. అక్టోబర్ 7వ తేదిలోగా ఈ సమస్యలు పరిష్కారం కావట్లయితే అక్టోబర్ 8 నుంచి దక్షిణాది చిత్రరంగం చిత్రనిర్మాణ కార్యక్రమాలను ఆపివేయవలసివస్తుందని దక్షిణ భారత చలనచిత్ర నిర్మాతల సంయుక్త కార్యాచరణసమితి ప్రకటించింది.

కమల్‌ను చూసి నేర్చుకోవాలి

కమలహాసన్‌తో ఎంతపారితోషికమైనా ఇచ్చి చిత్రం తీయాలనే తలంపు రామదినిర్మాతలకుంది. వాళ్ళకు కమల్ చెప్పే మొదటి విషయం "డబ్బుసంగతి తర్వాత, స్క్రిప్టు వినిపించండి; "హీరో అపాడి స్క్రిప్టును అయిదారు వీడియో కేసెట్లుచూసి తయారుచేసికెళ్ళి వినిపిస్తే కమల్ అంత

> **మద్రాసు వార్తలు**

సునాయాసంగా ఒప్పుకోరు. కమల్‌కు చలనచిత్ర నిర్మాణంలోని అన్నిశాఖల్లోనూ క్షుణ్ణంగా పరిచయం వున్నందువల్ల ప్రతిసన్నివేశంగురించి కూలంకషంగా చర్చిస్తారు. 'నాయకన్' మించిన స్క్రిప్టు అయివుండాలి, ఫైట్లు, డ్యాన్సులు తదు

—తరువ 11వ పేజీలో

సుమన్ అంటే అసూయపెరుగుతూంది!

వరదబాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి సుమన్ లక్షరూపాయలు అందజేసినందుకు అభినందించి, తామూ ఆ దారిని అనుసరించాల్సిందిపోయి, సుమన్ ఔదార్యాన్ని తోటిహీరోలు వక్రీకరించడం దారుణంగా భాగానే వుంది. ఇటీవల కోల్పోయిన మార్కెట్‌ను తిరిగి పొందడంకోసం, సుమన్ కేవలం పబ్లిసిటీకోసం ఇలా చేశాడని ఇటీవల ఒక చిత్రం ప్రారంభోత్సవంలో ముగ్గురు హీరోలు మాట్లాడుకున్నారు. ఆ ముగ్గురు హీరోలలో ఏ ఒక్కరూ ఇంతవరకు ఇలాంటి ప్రజోపయోగకరమైనపని ఏదీ తలపెట్టలేదు ఈ చిత్రపరిశ్రమలోని కొందరితీరు ఇంతే. తోటినటుడు మంచిపని ఏదైనాచేస్తే ఇతర నటులు మెచ్చుకోలేరు తోటి నిర్మాత చిత్రం హిట్ అయితే ఇతర నిర్మాతలు భరించలేరు. ఫ్లాప్ అయితే అందరూ సంతోషిస్తారు అలాగే సుమన్ దురదృష్టవశాత్తు

> **మద్రాసు వార్తలు**

కొంతకాలం కారాగారంలో వున్నప్పుడు ఆ తను రేస్‌ను బాగా పెంచుకోవచ్చని భావించారు కొందరు హీరోలు. సుమన్ విడుదలవుతున్నాడన్న వార్త వాళ్ళకు పిడుగుపాటు అయింది. ఇటీవల సుమన్ మునుపటికన్నా మరీ బిజీ అవుతున్నాడన్న వార్త మరింత బాధకల్గించింది. అందుకే ఈ దుష్ప్రచారాలు. ఇందువల్ల ఎవరికీ ఒరిగేదేమీ వుండదు.

"రాముడుకాదు రాక్షసుడు"

ఇదివరకు దాసరి నారాయణరావు దర్శకత్వంలో ''రాముడుకాదు కృష్ణుడు'' అనే చిత్రం తయారైంది ఇప్పుడీయన దర్శకత్వంలో ప్రభావతీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న చిత్రం ''రాముడుకాదు రాక్షసుడు''. ఇందులో సుమన్, రామిరెడ్డి, పరలేశ సుధాకర్, రాజా, రాళ్ళపల్లి, జయప్రకాష్, హిందీ నటుడు మహేష్ ఆనంద్, నాగేష్, మాగంటి సుధాకర్, రాధ, భానుప్రియ, హేమాచౌదరి, నిర్మల, అనూరాధ నటిస్తున్నారు. సంగీతం:రాజ్-కోటి. కెమెరా: వి. ఎస్. ఆర్. స్వామి. డిసెంబర్ నెలాఖరుకు షూటింగ్ పూర్తవుతుంది. ఇందులో భానుప్రియ జర్నలిస్టు పాత్ర ధరిస్తోంది. రాధ పోలీస్ ఆఫీసర్.

విజయశాంతి భక్తులు

దాదాపు వారంరోజుల క్రితం తిరుమలలో అమితాబ్ బచ్చన్ ఆలయంలోనూ ఆలయం వెలుపలా ఆరేప అభిమానులు చుట్టుముట్టినట్లే సెప్టెంబర్ 19న తిరుమలకు విజయశాంతి వచ్చినప్పుడు క్యూలో నుండి భక్తులందరూవెళ్ళి ఆమెచుట్టూ గుమిగూడారు. మొత్తంమీద ఇటీవల తిరుమలలో సినిమాతారలకు అఖండస్వాగతం లభిస్తోంది. భక్తులకు స్వామిదర్శనంతోపాటు స్టార్స్ దర్శనంకూడా లభించడంతో ఎంతోమురిసి పోతున్నారు. 'వేంకట రమణా-గోవిందా' అనేభక్తులు 'విజయశాంతి జై' అంటున్నారు!

తెలుగు సినిమాలలో టి. వి. స్టార్‌లు

'రామాయణ్' (సీత) దీపిక ''యమపాశం'' చిత్రంలో నటించిన విషయం అందరికీ తెలుసు. ''రంభ - రాంబాబు'' చిత్రంలో 'మహాభారత్' (రాధ) పాటిబారనాయిక. మన రాష్ట్రమంత్రి ఒకరు నిర్మించేచిత్రంలో 'మహాభారత్' (ద్రౌపది) రూపాగంగూలీ నటిస్తుంది. ✱

నెల్లూరు సబ్ జడ్జిగారి కోర్టులో

1987 సం॥ వారంటు దరఖాస్తు నం. 59 దు
1957 సం॥ అసలు దావా నం. 16 దు

మిరియం కమలమ్మ (మిరియం శేషురెడ్డి భార్య) -డిక్రీదారు/పిటిషనరు

ఎదిరి

కుండా రమణారెడ్డి, కుండా శ్రీనివాసులురెడ్డి (వెంకురామిరెడ్డి కుమారులు)
-రెస్పాండెంట్లు/జాకీదార్లు

ఈ వంబడ డిక్రీ బాకీకి ప్రథమ దార్థిగాయున్న షెడ్యూలు దాఖలా ఆస్థి 16-10-89 తేదీ ఉ॥ 10-30 గం॥ నుండి పై చెప్పిన కోర్టువారి వలన బహిరంగముగా వేలము వేయబడును

- షెడ్యూలు -

నెల్లూరు మున్సిపాలిటీలోని 16వ వార్డు రంగనాయకపురము జవహర్ లాల్ రోడ్డులోని 848/1, డోరు నెంబరుగల తూ॥ మిస్సెస్సు ఏడ్ర్ద్ధగారి ఇల్లు, ద॥ మున్సిపల్ రోడ్డు, ప॥ పాల్కాడు వెంకురెడ్డిగారి ఇల్లు, ఉ॥ రాచేపల్లి రామక్రిష్ణయ్యగారి ఇల్లుగల హద్దులలోని పునాదు 100 (నూరు) అంకణములు (=668.83 చదరపు మీటర్లు) గల స్థలములో 20 (ఇరవై) అంకణములు (=198.78 చదరపు మీటర్లు) మిద్దె 10 (పది) అంకణములు (=66.89 చదరపు మీటర్లు) పైమిద్దె కట్టుబడిగల ఇల్లు.

డిక్రీదారు విలువ రు. 80000/- అమీనా విలువ రు. 185000/-

సదరు ఇంటికి మున్సిపాలిటీ వారికి 1986-87 రెండవ అర్ధ సంవత్సరమునుండి 1988-89 మొదటి అర్థ సంవత్సరము వరకు బాకీ వున్న 709-44లకు లోబడి వేలము వేయబడును.

-మేనకూరు ఆదిశేషారెడ్డి
డిక్రీదారు వకీలు

పినాకినీతీరం

(2 పేజీ తరువాయి)

వయోవృద్ధ ... సాధ్యమవుతుంది! శ్రీనివాసులురెడ్డి-సుబ్బారెడ్డిగారల సుహృద్భావం ... వాడు ఏకోన్ముఖంగా వ్యవహరించడమే దోహదానికి ... కారణం!

చెన్నారెడ్డి పర్యటన ఆధారంగా జిల్లా కాంగ్రెస్‌లో వ్యక్తిగతంగా తమతమ ఆధిక్యతను చాటుకోవాలని, సుప్రతిష్ఠితం చేసుకోవాలని శ్రీనివాసులురెడ్డి — సుబ్బారెడ్డిగారల ఎత్తుగడలు వేసుకున్నట్లున్నారు. తమ ఈ ప్రయత్నానికి జనార్దనరెడ్డి దూరం కావడం దోహదకరమవుతున్నారు. పనుయందూరి పెద్దలు దించినట్లు కొంతకాలంగా అహోరంపొంది దగ్గర పెట్టుకొని వుండిన జిల్లాకాంగ్రెస్ కార్యవర్గ కొత్త జాబితాను సుబ్బారెడ్డిగారు పి.సి.సి. అధ్యక్షుని కార్యక్రమానికి ముందు పత్రికలకు విడుదల చేశారు; ఈ దెబ్బతో తాను జిల్లా కాంగ్రెస్‌లో మూడవ శక్తిగా స్వతంత్రం ప్రకటించుకోవచ్చునని సుబ్బారెడ్డి భావించారు; చెన్నారెడ్డికి స్వాగతం పలుకుతూ దినపత్రికల్లో అరపేజీ అడ్వర్టయిజ్‌మెంటు వేయించుకొన్నారు. ఢిల్లీలోవుండిన జనార్దనరెడ్డితో కలిపి సభలో పాల్గొననినాయకుల పేర్లతో కరపత్రాలుసైతం పంచుకున్నారు.

అడ్వర్టయిజ్‌మెంటుద్వారానేకాదు, ఒక ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుని ...లో కూడా శ్రీనివాసులురెడ్డి చెన్నారెడ్డి ...క్రమాన్ని విజయవంతం చేయమని ప్రకటనద్వారాకూడా విజ్ఞప్తిచేశారు. ఆయనే కాదు, ఆయన కుమారుడు కూడా ప్రత్యేకంగా దినపత్రికలో ఒక రంగుల ప్రకటన వేసుకున్నారు. విశేషమేమిటంటే, చెన్నారెడ్డికి వచ్చినని, విశదలోనూ ఆపేపకూడా ప్రస్తావించలేదు. ఇందిరాగాంధీ బొమ్మకూడా రాజీవ్ - చెన్నారెడ్డి చిత్రాలకు ఆరవేశాడు ... ఎవ్వరికీ పట్టగలుగలేదు!

చెన్నారెడ్డి కార్యక్రమానికి ఇతోధికంగానే కాదు ఎక్కువగా పూనుకొని పని చేసిన మూడవవ్యక్తి ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ ఎం. రాజమోహనరెడ్డి. ఈ బదేశ్యలో రాజమోహనరెడ్డి నెల్లూరులో జరిగిన ఏ కార్యక్రమంలోను ఇంత శ్రద్ధాసక్తులు ప్రదర్శించలేదు, శ్రమపడలేదు, వ్యయపరచుకోలేదు. చెన్నారెడ్డి కార్యక్రమంలో ఆయన ఇంత చొరవ తీసుకొనడానికి కారణం రేపు ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిత్వంమీద వున్న ఆశగానే వుంటుంది. ఆయన జిల్లాలో ఏ గ్రూపీయుడో చెప్పలేము; ప్రస్తుతానికి చెన్నారెడ్డి వర్గీయుడు అని అనుకోవచ్చునేమో!

శ్రీనివాసులురెడ్డిగారు కాంగ్రెస్‌లో చేరక ముందు ముఠాలు లేవు. కొందరిలో విముఖతలు, అసంతృప్తులు వున్నా అవి అంతరంగికంగా వుండిపోయాయేకాని బహిర్గతం కాలేదు; అవి బయటపడటకు జనార్దనరెడ్డి అవకాశం ఇవ్వలేదు. జిల్లాలో ఏ కాంగ్రెస్ కార్యక్రమం జరిగినా సమైక్యంగానే జరిగింది. శ్రీనివాసులురెడ్డిగారు ఏనాడు కాంగ్రెస్‌లో పాదం పెట్టారో ఆనాడే ప్రారంభమయ్యాయి ముఠాలు! రెండుగా వుండాల్సినవర్గాలు ఇప్పుడుమూడయ్యాయి. వేచిచూడండి — ఆయన సంస్థను బలపడనివ్వడు, తాను బాగుపడడు!

కొత్తకార్యవర్గం

జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ జాబితా ప్రకటించారు. పాత కార్యవర్గ సభ్యులు ఒక్కరిద్దరు బాపతులు కొత్తసభ్యులంతా అని పేరు పెట్టారు. తొమ్మిదిమంది ఉపాధ్యక్షులు; తొమ్మిదిమంది జనరల్ సెక్రటరీలు; పదితొమ్మిదిమంది జాయింటు సెక్రటరీలు; ఒక అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ; తొంభై ఒక్కమంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు—మొత్తం అధ్యక్షునితో కలిసి 180; పాతవారితో కలిపితే 185 కావచ్చు!

దీనికి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం అని పేరుపెట్టారుగాని, పేర్లన్నీ పరిశీలిస్తే దీన్ని నెల్లూరుటవున్ కాంగ్రెస్ కార్యవర్గం అనడం సముచితమేమోననిపిస్తుంది. టవున్ వరకైనా సరిపోతుందా అంటే అభ్యర్థులు నాంసికానివారే! సుబ్బారెడ్డిగారికి కార్యవర్గ నిర్మాణంలో టవున్, టవున్‌లో తన సొంతబలాన్ని సంఘటిత పరచుకునే దృష్టి మాత్రమే కనిపిస్తుంది.

పదేళ్ళనుండి రాజకీయంగా వెలుగులో వున్నా ఆయన జిల్లాస్థాయికి ఎదగలేదు; ఇక ఎదగలేరు. అటువంటప్పుడు ఇంకొకరికి అవకాశమిస్తే ఎంత బాగుంటుంది!

చెన్నారెడ్డి

(4వ పేజీ తరువాయి)

నెమ్మదించిపోయాయి. ఆ ఉద్రేకంలో కె. వి. సుబ్బారెడ్డిని ఏదో అన్నాడు. కాంగ్రెస్‌లోచేరి పదిరోజులు కాలేదు, అప్పుడే నీ పెత్తనమేమిటయ్యా అని సుబ్బారెడ్డి తిరుగుతిట్టు తిట్టాడు. దానితో ఉద్రేకాలు పెరిగిపోయాయి. ఇరువర్గాల 'కార్యకర్తలు' చొక్కాలు మడచి, తిట్లపురాణం విప్పి, చేయి చేసుకున్నారు. చెన్నారెడ్డిగారికి ఇది తీవ్ర అవమానమైంది.

మరుసటిరోజు కో-ఆపరేటివ్ బ్యాంక్ కార్యకర్తల సభకూడా పేలవంగా జరిగింది. అక్కడ కార్యకర్తలెవరూలేరు సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, విజయకుమారరెడ్డి, మధుసూదనరెడ్డి వంటివారు తమతోటి తమకు దండాలు చేసి గుణగణాలు మాత్రం చెప్పుకున్నారు. రాజమోహనరెడ్డిగారు దగదర్తి ఉదయగిరి నుంచి జనాన్ని తరలించబట్టి సరిపోయిందికాని లేకుంటే అభాసుపాలైపోయివుండేవారు. రాజమోహనరెడ్డి అనుబంధమైన ఉదయగిరి వర్కర్, వింజమూరు బాలకృష్ణారెడ్డిలు తప్ప ఒక్కమంది రాష్ట్రస్థాయి నాయకుడుకూడా సభకు రాలేదు. 46 మంది కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులలో పదిమందికూడా కన్పడలేదు. శ్రీనివాసులురెడ్డి స్నేహితులైన శ్రీ రంగారెడ్డి వంటివారుకూడా ముఖం చాటేశారు. రిక్షావాళ్ళని, పల్లెటూరి జనాన్ని తెచ్చి షామియానాలక్రింద కూరేశారు. మధ్యాహ్నం పండెండుగంటయ్యేసరికి హోటల్ టిక్కెట్లు వృధా పోరాదని వారందరూ లేచిపోయారు. ముప్పాతికభాగం షామియానాలు ఖాళీ అయిపోయాయి. నినాదాల మోతమాత్రం మిగిలింది. చెన్నారెడ్డి వారికే తన మహోపన్యాసం విన్పించి, ముఖం వెల్లగా పెట్టుకుని దిగిపోయారు.

ఈ సభలోని ఉపన్యాసాల కంపు ముక్కులు పగులగొట్టింది. జనార్దనరెడ్డి వర్గీయులు కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడుస్తున్నారట. శ్రీనివాసులురెడ్డి అన్నాడు దెయ్యాలు వేదం వల్లించినట్లుంది ఆయన మాటలసారం. నిన్నటివరకు 'దందాలరెడ్డి' అనితిట్టిన చెన్నారెడ్డిని 'గురుతుల్యుడు' అని సంబోధించాడు ఈ సభలో. అంటే దందాల దంతదంలో గురువుగా ఎంచుకున్నావా అని సభలోనే ఒకరు కేక పెట్టారు. శ్రీనివాసులురెడ్డిని కాంగ్రెస్ భవనంలోకి రానివ్వకపోతే రక్తపుటేరులు పారతాయని మధుసూదనరెడ్డిగారు హుంకరించారు.

జిల్లాకాంగ్రెస్‌లో గ్రూపులే లేవని వాక్రుచ్చారు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి ఎంతటి అమాయకుడు!

పార్టీలో భిన్నస్వరాలుండడం ఒక్కొక్కప్పుడు మాధుర్యంగా కన్పించినా, శృతిమించితే చిక్కులు వస్తాయన్నారు చెన్నారెడ్డి; తాను ఢిల్లీకిపోయి తీరికలు చేసేవాడినికానని, తనకు వ్యక్తులకంటే సంస్థ ముఖ్యమని, ఏనాయకుడికీ భిన్నంగా తనం చేయడంలేదని ఆయనన్నారు. సభలో ఎమ్మెల్యే శ్రీ రాజమోహనరెడ్డి మాదాసు గంగాధరం, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి వగైరాలంతా మాట్లాడారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కొంత ఆశీర్వచన ప్రసంగంచేసి, వెంటనే వేదిక దిగి వెళ్ళిపోయారు.

మధ్యాహ్నం 4 గంటలకు స్టోన్‌హౌస్ పేట అన్నదాన సమాజంలో తెలుగుదేశం వైశ్యప్రముఖులిచ్చిన టీ పార్టీ సేవించి, ఇందిరాభవన్‌లో బి. సి. ల సభలో మాట్లాడారు. ఈ సభకు శ్రీనివాసులురెడ్డిగారు రాలేదు. ఆయనవస్తే నల్లజెండాలు చూపించాలని నలుగురైదుగురు కృష్ణ యువసేన కార్యకర్తలు బయట నిలబడి వుండినారు. అయితే కె. వి. సుబ్బారెడ్డిగారు ముందుగా తారుటిగి శ్రీనివాసులురెడ్డి రాలేదని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఈ హడావుడినే శ్రీనివాసులురెడ్డిగారు తనపై హత్యాప్రయత్నంగా చిత్రించి ఆగంచేశారు.

సభంమధ్యలో ఆర్ అండ్ బి అతిథిగృహంలో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారు. కాని పత్రికలవారడిగిన ఏ ప్రశ్నకూ స్పష్టమైన సమాధానం చెప్పలేదు. ★

స్త్రీల సెంటిమెంట్లకు మసాలా సన్నివేశపు పూతపూసిన చిత్రం

సుమంగళి

[illegible]

చిత్ర సమీక్ష

గిద్దలూరు గోపాలరావు

[illegible]

గ్రంథ సమీక్ష

(4 పేజీ తరువాత)

[illegible]

—సురభి నరసింహం

ఆత్రేయ

(4 వ పేజీ తరువాత)

ఆ నిలువెల్లా మనసైన మనిషి
మాయమైతే—
పోయింది మనిషా
కాదే...
మనసు పోయింది!
కవితల్లో మనసు మైదేయం నింపిన
ఆత్రేయా ఆగిపోయాక
మనసు మూగదే అయిపోయింది!

[illegible]

—దినకర్

• • •

[illegible]

—జయంపు కృష్ణ

• • •

[illegible]

—ముంగర రామయ్య

సినిమా

(9వ పేజీ తరువాత)

[illegible]

సర్టిఫికేటు పోయినది

షేక్ మదార్‌వలి s/o. షేక్ మదార్ [illegible] సర్టిఫికేట్ సి. ఎ. ఎం. హైస్కూల్ [illegible]

షేక్ మదార్‌వలి, పొదిలి-ప్రకాశంజిల్లా

నెల్లూరు 1 వ అడిషనల్ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 209 of 1989

ఇండియన్ బ్యాంకి స్ప్రిజెంటెడ్ బై ఇన్ బ్రాంచి మేనేజరు, నెల్లూరు —వాది

S. A T. Balajee, Sole promotor of Ambika Book Centre, Pinakini Super Market, Nellore. —ప్రతివాది.

వాదికి రావలసినబాకీ రు 6966-05లు రాబట్టుటకు దావా నోటీసు 6-10-1989 తేది గాన ప్రతివాది పైకోర్టులో ఉ. 10-30 గంటలకు స్వయముగాగాని లేక ప్లీడరుద్వారాగాని హాజరై అక్షేపణలను తెలుపుకొనవలసినదిగానున్నా లేనియెడల సదరు విషయము ప్రతివాది పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

—ఎస్. వెంకటసుబ్బారెడ్డి, వాదివకీలు.

నెల్లూరు ప్రి॥డి॥ము॥ కోర్టులో

O. S. No. 1198 of 1988

ఇండియన్ బ్యాంకి స్ప్రిజెంటెడ్ బై ఇన్ బ్రాంచి మేనేజర్, నెల్లూరు —వాది.

[illegible] సంతపేట, నెల్లూరు-1.

వాదికి రావలసినబాకీ రూ 7493-95 లు రాబట్టుటకు దావానోటీసు 2-11-89 తేది గాన ప్రతివాది పైకోర్టులో ఉదయం 10-30 గంటలకు స్వయముగాగాని లేక ప్లీడరుద్వారాగాని హాజరై అక్షేపణలను తెలుపుకోవలసినదిగానున్నా లేనియెడల సదరు విషయము ప్రతివాది పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

—ఎస్. వెంకటసుబ్బారెడ్డి, వాదివకీలు

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. No. 152/85

O. S. No. 191/78

[illegible]

నెల్లూరు 4వ అడిషనల్ డి॥ ము॥ కోర్టులో

O. S. No 1563/1988

ఇండియన్ బ్యాంకి, స్ప్రిజెంటెడ్ బై ఇన్ బ్రాంచి మేనేజరు, నెల్లూరు —వాది

T. Nagabhushanam
S/o Ramilingaiah -J.D.R.
16/235 Rayaji street;
Nellore - 524001.

వాదికి రావలసిన బాకీ రు 2000 లు. రాబట్టుటకు ప్రతివాదికి దావా నోటీసు 30-10-89 తేది.

కావున ప్రతివాదిపై కోర్టుకో ఉదయం 10-30 గంటలకు స్వయముగాగాని లేక ప్లీడర్ద్వారాగాని హాజరయి అక్షేపణలను తెలుపుకొనవలసినదిగానున్నా లేనియెడల సదరు విషయము ప్రతివాది పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

—యస్ వెంకటసుబ్బారెడ్డి
వాదివకీలు

In the Court of the Subordinate Judge Cuddapah

Small Cause No 113/88

Syndicate Bank
Main Branch
7 Roads, Cuddapah.
-Plaintiff

1. Damuri Pakkirappa
S/o Veeranna,
aged 25 Years
232 Housing Board Colony
Cuddapah.
2. M. Narasimhulu
S/o Balaiah, Aged 25years
226, HousingBoard Colony,
Cuddapah -defendants

NOTE

[illegible]

ఎస్ హరీంద్రనాథ్,
Advocate for Plaintiff.